TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం ఫిబ్రవరి 9, 2026 | సంపుటి :01 | సంచిక :24 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## స్వదేశానికి బయలుదేరిన ప్రధాని మోదీ

- మలేసియా ప్రభుత్వం మోదీకి ఘన స్వాగతం పలికిందని విదేశాంగ శాఖ తెలిపింది.
- మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కీలక సమావేశం జరిగింది.
- వాణిజ్యం, రక్షణ తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి.

మలేసియా లో రెండు రోజుల పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు బయలుదేరారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. "మలేసియాలో ప్రధాని మోదీ పర్యటన విజయవంతమైంది. ఆ దేశం మోదీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక ఆతిథ్యాన్ని అందించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతంగా మారాయి" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. కాగా, ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో అద్భుతమైన సమావేశం జరిగిందని మోదీ 'ఎక్స్'వేదికగా కొనియాడారు. తమ స్నేహపూర్వక బంధాన్ని పొరుగుదేశాలు ఎప్పటికీ ఆస్వాదిస్తాయన్నారు. వాణిజ్యం, రక్షణ సహా పలు సెక్టార్‌లో సహకారం అందించుకోవాలని ఇరుదేశాలు బలంగా నిశ్చయించుకున్నాయని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సీఈఓ ఫోరమ్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ ఇరు దేశాల మధ్య వాణిజ్య పెట్టుబడులకు కొత్త పుంతలు తొక్కనుందని మోదీ తెలిపారు. రక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్యం, ఏఐ, వృత్తి విద్య, ఐటీ, డిజిటల్ టెక్నాలజీ సహా మరిన్ని అంశాలపై ఇరు దేశ నాయకులు పలు చర్చలు జరిపారు.

# సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ తీసుకోం: సీఎం రేవంత్‌రెడ్డి

**సింగరేణి కార్మికుల వల్లే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.**

**భూపాలపల్లి జిల్లాను రద్దు చేసే ఆలోచన లేదని, జిల్లా కొనసాగుతుందని స్పష్టంచేశారు.**

**జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఉంటే ప్రజలతో చర్చించి మాత్రమే చేస్తామని తెలిపారు.**

**ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఇస్తామని హామీ ఇచ్చారు.**



గణపురం: సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని, మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు.

పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. రేగొండ మండలం కొడవటంచ చేరుకున్న సీఎం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి, పక్కనే ఉన్న బాలాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రూ.12.15 కోట్లతో చేపడుతున్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పనుల్లో భాగంగా నిర్మించిన వసతి గృహ భవనాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ పరిధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు."ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. దేశానికే నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాది కీలకపాత్ర. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశాం. భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మాకు లేదు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయాలంటే ప్రజలతో చర్చించే చేస్తాం. భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు.. కొనసాగుతుంది.

కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నది కిషన్‌రెడ్డి కాదా?

2004-14 మధ్య 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చాం. గత పదేళ్లలో ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ బీఆర్ఎస్‌కు.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పా. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారు.

## సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

హైదరాబాద్: సైబర్ నేరాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు పనిచేస్తున్నారు. గత నెలలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లలో దేశ వ్యాప్తంగా 7 రాష్ట్రాలకు చెందిన 37 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సైబర్ నేరాలకు సంబంధించి 26 కీలక కేసులను ఛేదించామని హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు తెలిపారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరిలో 117 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.



2లో

## నెయ్యి కల్తీపై ప్రతి హిందువు బాధపడుతున్నాడు



2లో

## ఒత్తిడితో ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

కాప్రా: ఒత్తిడితో ఓ ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కుషాయిగూడ ఠాణా పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. కుషాయిగూడ ఎస్సై సాయిలు తెలిపిన వివరాల ప్రకారం. . కాప్రా సర్కిల్ మాధవపురిలో డీఎస్ఆర్ ఎన్‌క్లేవ్‌లోని సాయి బృందావన్ అపార్టుమెంట్లో విద్యార్థిని(20) తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటోంది. ఆమె స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. 2లో



## డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడేతో ఏపీకి ప్రయోజనం: పెమ్మసాని



విశాఖపట్నం: ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి అనేక ప్రయోజనాలు కలగనున్నాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే ఇస్తున్నారని.. దీంతో ఏపీకి ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. ఉద్యోగాలు పెరుగుతాయని.. తద్వారా అనేక డేటా సెంటర్లు రాష్ట్రానికి వచ్చే అవకాశముంటుందన్నారు. 16వ ఆర్థిక సంఘం ద్వారా అధిక శాతం నిధులు ఏపీకి వచ్చేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కృషితో ఎన్నో అద్భుత కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పెమ్మసాని మాట్లాడారు.

"దేశంలో సామాన్యుల నుంచి వ్యాపారులు వరకు అందరికీ ఉపయోపడేలా.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా బడ్జెట్ ఉంది. జీవిత బీమా, ఆరోగ్య బీమాపై పన్ను జీరో చేశారు. 2లో

## రేవంత్‌ను కేసు నుంచి తప్పించడానికే ల్యాబ్ తగులబెట్టారు: కేటీఆర్

- హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం కావాలనే చేశారని కేటీఆర్ ఆరోపించారు.
- 'ఓటుకు నోటు' కేసు నుంచి రేవంత్‌రెడ్డిని తప్పించడానికే ల్యాబ్‌ను తగులబెట్టారని విమర్శించారు.
- ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని



2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్.. రెండు పార్టీలు ఒక్కటే: రామచందర్‌రావు

నల్గొండ: రాష్ట్రంలో కాంగ్రెస్‌కి ఓటేసినా.. బీఆర్ఎస్‌కు వేసినా ఒక్కటేనని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఎద్దేవా చేశారు. ఒకరు దొంగ అయితే.. మరొకరు దోపిడీ దొంగ అని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు.



2లో

## నకిలీ నెయ్యి.. ఆ విషయం వైకాపా నేతలకు ముందే తెలుసు: మంత్రి నాదెండ్ల



తెనాలి టౌన్: లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యి నకిలీది అన్న విషయం వైకాపా నాయకులకు ముందే తెలుసు అని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీం కోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో సీబీఐ నివేదిక స్పష్టం చేసిందన్నారు. దీనిపై వైకాపా నాయకులు ఎదురుదాడికి దిగడం దుర్మార్గమన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపుగా చర్యగా ఆయన ఖండించారు.

భారతీయ తెలుగు
సోమవారం ఫిబ్రవరి 9, 2026

# సంపాదకీయం

## ముదురుతున్న ఫెవికాల్ బంధం!

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మొదలవలేదేమిటా అని అనుకుంటున్నామో లేదో మొదలెట్టేశారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందనీ, సీమ ఎడారి అవుతోందనీ కొన్ని గొంతులు ఆనవాయితీ ప్రకారం నిందించడం మొదలెట్టాయి. ఆ కుటుంబం అధికారంలో ఉంటే సీమ పచ్చగా మారిపోతుంది. అధికారం పోగానే సీమ ఎడారి అయిపోతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కులాల కుంపట్లు రాజుకుంటున్నాయి. ఇది కూడా ఆ కుటుంబం అధికారంలో లేనప్పుడే. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించకపోతే సీమ ఏమైపోవాలి అంటూ వైసీపీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం కర్నూలులో ఒక సభ నిర్వహించారు. ఎన్జీటీ ఆదేశాల వల్ల ఈ పథకం 2020లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఆగిపోయింది. ఆ తర్వాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి దాని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోగానే ఆ పథకం గుర్తుకు వచ్చింది. ఇంకేముందీ, ఆ కుటుంబం కోసం పనిచేసే కొంత మంది రాయలసీమ మోతుబరులు స్వరాలు సవరించుకుంటున్నారు. సీమకు అన్యాయం చేస్తారా? అంటూ గొంతు విప్పే పనిలో ఉన్నారు. ఇక్కడ కీలకమైన మరో అంశం కూడా ఉంది. జగన్‌రెడ్డి కోసం రాయలసీమకు చెందిన మోతుబరులే కాకుండా తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ కూడా పనిచేస్తుంటుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం ద్వారా కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నారని భారత రాష్ట్ర సమితి గతంలో విమర్శించింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కూడబలుక్కొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్వహించిన పోరుబాట గురించి భారత రాష్ట్రసమితి పట్టించుకోలేదు. తెలంగాణకు ద్రోహం చేయాలనుకోవడం ఏమిటి? అని జగన్‌రెడ్డిని నిలదీయలేదు. తెలుగుదేశం పార్టీ లేదా మరో పార్టీ ఈ పని చేసి ఉంటే బీఆర్ఎస్ నాయకులు నోటికి పనిచెప్పేవారు. కేసీఆర్ పత్రికలో గుండెలు బాదుకొనేవారు. వైసీపీ నిర్వహించిన సభ గురించి కేసీఆర్ పత్రికలో ఒక్క వార్త కూడా రాయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ఎడిషన్‌లో కూడా ప్రముఖంగా ప్రచురించే జగన్‌రెడ్డి రోత మీడియాలో కూడా ఈ వార్త కనిపించలేదు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో తాము చేసే రాజకీయాల వల్ల తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఇబ్బంది కలగకూడదు అని జగన్ అండ్ కో భావిస్తున్నారన్నమాట! అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టే కార్యక్రమాలను కేసీఆర్ సొంత మీడియా కప్పిపెడుతోంది. అంటే తెలంగాణ ప్రయోజనాల కన్నా జగన్‌రెడ్డి ప్రయోజనాలే కేసీఆర్ అండ్ కోకు ముఖ్యమని అర్థమవుతోంది. తమ రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నప్పుడే అటు జగన్‌రెడ్డికి గానీ, ఇటు కేసీఆర్‌కు గానీ తమ ప్రాంత ప్రయోజనాలు గుర్తుకొస్తాయి.వారు అధికారంలో ఉంటే మాత్రం తమ ప్రాంత ప్రయోజనాలు పట్టవన్నమాట! రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఆందోళన మొదలెట్టిన జగన్‌రెడ్డిని కేసీఆర్ అండ్ కో పల్లెత్తు మాట అనకపోవడానికి కారణం ఏమిటి? చంద్రబాబును తిడుతున్నట్టుగా జగన్‌రెడ్డిని తెలంగాణ ద్రోహి అని ఒక్క రోజైనా విమర్శించారా? నిజానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల శ్రీశైలం జలాల్లో తెలంగాణకు నష్టం జరిగే అవకాశం ఉంది. చంద్రబాబు ప్రతిపాదిస్తున్న నల్లమలసాగర్ వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఏమీ ఉండదంటున్నారు. పోలవరం నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను వినియోగించుకోవడానికే నల్లమలసాగర్‌ను చంద్రబాబు ప్రతిపాదించారు. అయినా గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోతారా అని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. సముద్రంలో కలిసే జలాలను వాడుకుంటే తప్పేమిటి? అని కేంద్ర జల సంఘం చైర్మన్ కూడా ప్రశ్నించడం గమనార్హం. నీళ్ల రాజకీయాలు తెలుగునాట ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ కోసం తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా, మిగులు జలాల ఆధారంగా కాకుండా నికర జలాల ఆధారంగానే ఆ పథకాన్ని చేపట్టాలని వైఎస్ రాజశేఖరరెడ్డి అప్పట్లో నానా యాగీ చేశారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి అధికారం దూరం కాగానే రాయలసీమతో పాటు కులాల కుంపట్లు గుర్తుకు వస్తాయి. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. దీనిపై ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న చంద్రబాబు గానీ, జగన్‌రెడ్డి గానీ అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే, దుమ్ముగూడెం తర్వాత దిగువకు ప్రవహించే గోదావరి జలాల ఆధారంగానే పోలవరం నిర్మితమవుతోంది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చే ఈ వరద జలాలను తెలంగాణ వినియోగించుకోలేదు. వినియోగించుకున్నా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది లేదు. ఎందుకంటే ప్రతి ఏటా కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి దిగువన సముద్రంలో కలుస్తుంది. అయినా ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి అధికారం కోల్పోయినందున నీటి రాజకీయాలకు తెరలేపారు. తెలంగాణ ప్రజల దృష్టిలో చంద్రబాబును దోషిగా చిత్రీకరించాలని కేసీఆర్, రాయలసీమ ప్రజల దృష్టిలో చంద్రబాబును ద్రోహిగా చిత్రీకరించాలని జగన్‌రెడ్డి ఎత్తుగడలు సిద్ధం చేసుకొని పరస్పర సహకారంతో అమలు చేస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య వైరం ముదురుతుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్‌రెడ్డి మధ్య మొదటి నుంచీ వైరం ఉంది. ఈ క్రమంలో తమ ప్రత్యర్థులను ఉమ్మడిగా ఎదుర్కోవాలని కేసీఆర్, జగన్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ రెండు పార్టీలకూ చెందిన సోషల్ మీడియా విభాగాలు కూడా కలసికట్టుగా పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో కేసీఆర్‌కు కష్టం వస్తే వైసీపీ సోషల్ మీడియా రక్షణగా నిలబడుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై ఉమ్మడిగా దాడి చేస్తున్నారు. తెలంగాణ రాజకీయాలతో చంద్రబాబుకు ఏమి పని అని ప్రశ్నిస్తున్న కేసీఆర్ అండ్ కో, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఎందుకు వేలుపెడుతున్నారో వారికే తెలియాలి. తెలంగాణలో జల రాజకీయాలను బీఆర్ఎస్ ముమ్మరం చేయగా, రాయలసీమ హక్కుల పేరిట జల రాజకీయాలకు వైసీపీ తెరలేపింది. రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా తెలంగాణను రక్షణ కవచంగా కేసీఆర్ అండ్ కో ఎలా వాడుకొనే ప్రయత్నం చేస్తున్నారో ఆంధ్రప్రదేశ్‌లో అధికారం పోగానే వైఎస్ కుటుంబం కూడా రాయలసీమను అలా రక్షణ కవచంగా వాడుకుంటూ వస్తోంది. ఇద్దరిదీ ఒకే దారి.

### కాపులను దూరం చేయడమే లక్ష్యం!

ఆంధ్రప్రదేశ్‌లో అధికార మార్పిడి జరిగి ఏడాదిన్నర అయినందున జగన్‌రెడ్డి తన వద్ద ఉన్న అస్త్రశస్త్రాలకు పదునుపెడుతున్నారు. రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టడం కోసం స్కెచ్ సిద్ధం చేస్తూనే మిగతా జిల్లాలలో కులాల కుంపట్లను రాజేయడం మొదలుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కమ్మ-- కాపు కులాల మధ్య విద్వేష బీజాలు నాటింది కూడా ఆ కుటుంబమే. దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత ఈ రెండు కులాలవారూ ఒకే రాజకీయ వేదిక పంచుకుంటున్నారు. సహజంగానే ఇది జగన్‌రెడ్డి కడుపు మంటకు కారణం అవుతోంది. కమ్మ--కాపులది డెడ్లీ కాంబినేషన్. ఈ కాంబినేషన్‌కు ఇప్పుడు బీసీలు, మాదిగలు, ముస్లింలు జత కలిశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి బలమైన రాజకీయ వేదికగా రూపొందింది. ఈ కారణంగా గత ఎన్నికల్లో కూటమి 164 సీట్లలో గెలుపొందింది. అది కూడా భారీ మెజారిటీలతో. కమ్మ--కాపులు కలవకుండా ఇప్పటిదాకా అడ్డుకుంటూ వచ్చారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చోటుచేసుకున్న అరాచకాలను గమనించిన జనసేనాని పవన్ కల్యాణ్ పరిణతి ప్రదర్శించి తెలుగుదేశం పార్టీతో చేతులు కలిపారు. పవన్ కల్యాణ్ తెలుగుదేశంతో జట్టు కట్టకుండా అడ్డుకోవడం కోసం ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి చెయ్యని ప్రయత్నం లేదు. ఆ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమిలో విభేదాలు రాకపోతాయా అని ఏడాదిన్నరగా ఎదురుచూశారు. అలాంటి సంకేతాలు కనిపించకపోగా కనీసం మరో పదిహేనేళ్లపాటు కూటమి ఐక్యంగా ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్ కోసం అది అవసరమని పవన్ కల్యాణ్ పదే పదే ప్రకటిస్తున్నారు.

## ఒత్తిడితో ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

మొదటిపేజీ తరువాయి
ఈ క్రమంలోనే గత పరీక్షల్లో పలు సబ్జెక్టుల్లో ఆమె ఫెయిల్ అయింది. ఈ సారి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినికి ఆమె తల్లి సూచించింది. తీవ్ర ఒత్తిడికి గురై శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లి కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భారీ ట్రక్కుతో హైవేపై విన్యాసాలు.. డ్రైవర్ అరెస్ట్



హరియాణాలో జాతీయ రహదారిపై ఇటీవల అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదకర రీతిలో ఓ ట్రక్కు డ్రైవర్ విన్యాసాలు చేయడం.. వాహనదారులను భయాందోళనకు గురిచేసింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అధికారులు చర్యలు చేపట్టారు. ట్రక్కును సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేశారు. హరియాణాలోని నూహ్ జిల్లాలో దిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే ( ఐవశ్రీష్ట్రఱ-వీబఎఎఖఱ జుఞజూతీవంంఖ్జు)పై ఈనెల 3న ఈ ఘటన చోటుచేసుకుంది. రిగాడ్ గ్రామానికి చేరుకున్న సమయంలో ట్రక్కును వేగంగా నడిపిన డ్రైవర్.. స్టంట్లు చేస్తూ తోటి ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన గురుగ్రామ్ పోలీసులు.. రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

## డెడ్‌లైన్ సమీపిస్తున్న వేళ..
## 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ




ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఈ డెడ్‌లైన్ సమీపిస్తున్న వేళ.. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో భాగంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

"భద్రతా వ్యూహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌లను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలు ఇచ్చాయి" అని అమిత్ షా (ూఎఖ రాష్ట్రుష్ట్ర) తెలిపారు. నిర్దేశించుకున్న గడువులోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అధికారులు, కేంద్ర సంస్థలు, భద్రతాబలగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మావోయిస్టులపై కేంద్రం కొన్నేళ్లుగా ఉక్కుపాదం మోపుతోంది. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు తీవ్రతరం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది జనవరి నుంచి ఛత్తీస్‌గఢ్‌లో ఆయా ఎన్‌కౌంటర్‌లలో నంబాల కేశవరావు వంటి అగ్ర నేతలు సహా 500 మందికిపైగా మావోయిస్టులు హతమయ్యారు. అదే వ్యవధిలో రాష్ట్రంలో దాదాపు 1,900 మంది నక్సలైట్లు అరెస్టయ్యారు. 2,500 మందికి పైగా లొంగిపోయారు.

## సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ తీసుకోం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత ఇస్తాం. దక్షిణ కుంభమేళాగా సమ్మక్క.. సారలమ్మ జాతర నిర్వహించుకొన్నాం. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తాం.



బీఆర్ఎస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యాపారులను బెదిరించి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో రూ.1500 కోట్లు తీసుకున్నారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాజకీయ సమితి. పాపాల ఊబిలో ఆ పార్టీ కూరుకుపోతుంది. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారు. 'నేను ముఖ్యమంత్రినా కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి' అని కిషన్‌రెడ్డి చెబుతున్నారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదు.

## సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి


అందులో అందులో 15 ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, 2 డిజిటల్ అరెస్ట్ కేసులు, 4 సోషల్ మీడియా ఆధారిత పోక్సో కేసులు, 5 బిజినెస్, గేమింగ్, జాబ్ ఫ్రాడ్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేయడంతో బాధితులకు రూ.71.91లక్షలు రీఫండ్ చేశామని చెప్పారు. వివిధ కేసుల్లో అరెస్ట్ అయిన నిందితులు దేశవ్యాప్తంగా 86 కేసులతో సంబంధం ఉన్నట్లు విచారణలో తేలింది. అందులో తెలంగాణలో 19, ఆంధ్రప్రదేశ్-14, రాజస్థాన్-12, మహారాష్ట్ర- 14, కర్ణాటక-15, కేరళ- 5, గుజరాత్ -7, తమిళనాడు-7, పశ్చిమ బెంగాల్ -2, మధ్యప్రదేశ్ -1, బిహార్ - 2, దిల్లీ- 6, ఉత్తరప్రదేశ్ -5, హరియాణా-2, ఒడిశా-2 కేసుల్లో నిందితుల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. నిందితుల బ్యాంక్ ఖాతాల లావాదేవీలను పరిశీలించగా దాదాపు రూ.65 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఈ కేసుల దర్యాప్తులో నిందితుల వద్ద నుంచి 26 సెల్ ఫోన్లు, 79 సిమ్ కార్డులు, 62 డెబిట్ కార్డులు, 57 చెక్‌బుక్‌లు సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సి-మిత్రకు 1706 ఫిర్యాదులు అందగా వాటిలో 315 ఎఫ్ఐఆర్లు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు. ఈ విభాగం ద్వారా మరో 13 మందిని అరెస్ట్ చేసి, రూ.10.65 లక్షల నగదును బాధితులకు తిరిగి ఇప్పించినట్లు అధికారులు వెల్లడించారు. ఉన్నతాధికారుల పేర్లతో వచ్చే నకిలీ వాట్సాప్, సోషల్ మీడియా మెసేజ్‌లను నమ్మి డబ్బులు పంపవద్దని, వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపుల్లో అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి స్కీమ్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. అలాగే బ్యాంకుల పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్‌ను క్లిక్ చేయవద్దని, డిజిటల్ అరెస్ట్ కాల్స్‌కు భయపడవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బును ఫ్రీజ్ చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని పోలీసులు సూచించారు.

## నెయ్యి కల్తీపై ప్రతి హిందువు బాధపడుతున్నాడు

మొదటిపేజీ తరువాయి
విశాఖపట్నం: తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై ప్రతి హిందువు బాధపడుతున్నాడని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కల్తీ జరిగిందని తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. మాజీ సీఎం జగన్ మాత్రం.. అసలు కల్తీనే జరగలేదంటారు. రసాయనాలతో నెయ్యి తయారు చేశారు. డబ్బుకు కక్కుర్తిపడి హిందువుల మనోభావాలను తాకట్టుపెట్టారు. ఈ వ్యవహారంలో జగన్‌ను బాధ్యుడిగా చేయాలి. నెయ్యి కల్తీ కేసులో అంతిమ లబ్ధిదారులపై చర్యలు తప్పవు. ఈ అంశంపై అసెంబ్లీలో తప్పకుండా చర్చిస్తాం" అని పల్లా శ్రీనివాసరావు అన్నారు

## డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడేతో ఏపీకి ప్రయోజనం: పెమ్మసాని

మొదటిపేజీ తరువాయి
వస్తువుల ధరలు తగ్గించడం వల్ల ప్రజలకు భారం తగ్గుతుంది. రక్షణ రంగానికి కేటాయింపులను 21 శాతానికి పెంచారు. ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు ఏర్పాటు చేయబోతున్నారు. అందులో ఏపీ కూడా ఉంటుంది. వీబీజీ రామ్‌జీ పథకానికి మరో రూ.10వేల కోట్లు అదనంగా కేటాయించారు. జగన్ హయాంలో 90కి పైగా ప్రభుత్వ పథకాలు మరుగున పడ్డాయి. ఆయన అర్ధంతరంగా ఆపేసిన పథకాలకు సంబంధించిన పనులకు వడ్డీలు చెల్లించి మరీ కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది" అని పెమ్మసాని వివరించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్.. రెండు పార్టీలు ఒక్కటే: రామచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి
నల్గొండ: రాష్ట్రంలో కాంగ్రెస్‌కి ఓటేసినా.. బీఆర్ఎస్‌కు వేసినా ఒక్కటేనని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఎద్దేవా చేశారు. ఒకరు దొంగ అయితే.. మరొకరు దోపిడీ దొంగ అని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అదే భాజపా నేతలు ఓడినా.. గెలిచినా ఒకే పార్టీలో ఉంటారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు.

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ఎన్నికల విజయ సంకల్ప సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లిస్తోందని విమర్శించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో భాజపా జెండా ఎగరబోతోందని జోస్యం చెప్పారు. నల్గొండలో ఇప్పటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదన్నారు. భాజపాను గెలిపిస్తే నల్గొండను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశాలు ఇచ్చారు.. ఒక్కసారి భాజపాకు అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భాజపాకు అవకాశం ఇస్తే తెలంగాణను అవినీతి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

## రేవంత్‌ను కేసు నుంచి తప్పించడానికే ల్యాబ్ తగులబెట్టారు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హనుమకొండ: హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో అగ్ని ప్రమాదం కావాలనే చేశారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హనుమకొండలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్రప్రజలకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని, అసలు నేరస్థులు ఎవరో తేలాలంటే రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

"ఓటుకు నోటు కేసు నుంచి రేవంత్‌ను తప్పించడానికే ల్యాబ్ తగులబెట్టారు. అందరూ మున్సిపల్ ఎన్నికల్లో బిజీగా ఉంటే రేవంత్‌రెడ్డి మాత్రం మురికి పనుల మీద ఉన్నారు. కేసు చివరి దశలో ఉన్నప్పుడు అగ్ని ప్రమాదం జరగడంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు జరిగి ఏడాదిన్నర అయినా.. కనీసం కేసు కూడా నమోదు కాలేదు. సింగరేణి కుంభకోణం బయటపెట్టినా.. కేంద్రం స్పందించటంలేదు" అని కేటీఆర్ ఆరోపించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 9, 2026

# ఆధ్యాత్మిక వాతావరణంలో బాబా శ్యామ్ నిషాన్ రథ్ యాత్ర

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 08:**
బాబా శ్యామ్ (శ్రీ కృష్ణుడు) భక్తుల కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతూ ఫల్గుణి ఏకాదశి వేడుకలలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో ఆదివారం జరిగిన "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" అపూర్వమైన స్థాయిలో నగరం అంతటా భక్తి వాతావరణాన్ని సృష్టించి మంత్రముగ్ధులను చేసింది. శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" హైదరాబాద్, చార్మినార్, మహాదేవ్ మందిరం వద్ద రథంపై అత్యంత ప్రత్యేకమైన పుల అలంకరణతో ఉన్న బాబా శ్యామ్ కు హారతి ఇచ్చిన అనంతరం రథాన్ని లాగుతూ కుంకుమ, తెలుపు, ఎరుపు, పసుపు, నీలం, ఆకాశ నీలం, ఆకుపచ్చ మరియు గులాబీ రంగుల జండాలను చేతబూని వేలాదిమంది భక్తులతో అత్యంత చాలా పవిత్రమైనదిగా పరిగణించబడే "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" ప్రారంభమైంది. రథంతోపాటు ఆకర్షణీయమైన శకటాలతో, ఉర్రుతలూగించే ప్రపంచ ప్రసిద్ధ గాయకుడూ కన్నయ్య మిట్టల్ భక్తి పాటలతో ప్రారంభమై చార్మినార్ మహాదేవ్ మందిరం నుండి కాచిగూడ శ్రీ శ్యామ్ బాబా మందిరం వరకు సాగిన ఈ కాలినడక యాత్రకు వివిధ మార్గాల్లో పూల వర్షం కురిపిస్తూ భక్తులు నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. భక్తులు నిజమైన హృదయంతో శ్యామ్ బాబాను స్మరిస్తూ, జై శ్రీ శ్యామ్ అని నినాదాలు చేస్తూ,



కీర్తనలు, శ్లోకాలు, నృత్యకారులు, భజనల స్వరాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ, రంగులు మరియు గులాల్ విసురుకుంటూ, మొత్తం వాతావరణాన్ని శ్యామ్ స్పూర్తితో నింపారు. బాబా శ్యామ్ పట్ల తమ అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని వ్యక్త పరుస్తూ వేలాదిమంది భక్తులు తమ నిషాన్ (జండా) లను కాచిగూడ శ్రీ శ్యామ్ మందిర్ లో సమర్పించారు. బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్, వైస్ చైర్మన్లు రామ్‌దేవ్ అగర్వాల్, పురుషోత్తం దాస్ గోయల్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించిన బాబా శ్యామ్ రథయాత్రలో భక్తుల వెల్లువ, భక్తికి ఒక అపురూప దృశ్యం అని, దుఃఖాలు మరియు బాధలు తొలగిపోతాయని, అచంచలమైన విశ్వాసంతో కాలినడకన నిషాన్ యాత్ర చేసే భక్తులపై బాబా శ్యామ్ ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. రాజస్థాన్, ఖాటు ధామ్‌లో బాబా శ్యామ్ రథయాత్ర నిర్వహించినట్లు హైదరాబాద్ లో కూడా భక్తులు చారిత్రాత్మక ఘట్టంగా నిర్వహించారని అన్నారు. ఈ



యాత్రలో కమిటీ సలహాదారు చంద్రకాంత్ డకోటియా. కన్వీనర్లు అమిత్ అగర్వాల్, రాంనిరంజన్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, నర్సింగ్ జైస్వాల్, జీవన్ భాటి, అభిషేక్ శర్మ, సుశీల్ అగర్వాల్ మరియు గోవింద్ పొద్దార్, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి అధ్యక్షులు చంద్రకాంత్ డకోటియా, ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ బడేగావ్‌వాలే, కార్యదర్శి ఇంద్రకరణ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు రామ్‌దేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్ విగ్, కోశాధికారి కపిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ నగర్ కాలనీలో రెండవసారి 'మా దారి -- మా హక్కు' నిరసన

**– ఇది ఉద్యమం కాదు... పాలన వైఫల్యానికి అద్దం**

కూకట్పల్లి--మూసాపేట పరిధిలోని భరత్ నగర్ కాలనీ ప్రజలు తమ మౌలిక హక్కైన రాకపోకల మార్గం కోసం మరోసారి రోడ్డెక్కారు. ప్రధాన రహదారికి వెళ్లే కాలనీ మార్గాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో 'మా దారి -- మా హక్కు' నినాదంతో ఈరోజు రెండోసారి నిరసన కార్యక్రమం నిర్వహించారు.
2017 సంవత్సరంలో ఒకప్పుడు సజావుగా ఉన్న రాకపోకల మార్గాన్ని పరిమితం చేసినప్పటి నుంచి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ పిల్లలు, ఉద్యోగులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు --- అందరికీ ఈ మూసివేత శాపంగా మారింది. పలుమార్లు అధికారులకు




వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పాలనా నిర్లక్ష్యానికి నిదర్శనంగా ప్రజలు విమర్శిస్తున్నారు.
ఒక కాలనీకి ప్రధాన రహదారికి వెళ్లే మార్గం కల్పించలేని పరిస్థితి ప్రజాస్వామ్యంలో తీవ్రమైన వైఫల్యమని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ డిమాండ్ కాదని, జీవనానికి సంబంధించిన మౌలిక సమస్య అని వారు స్పష్టం చేస్తున్నారు.
అధికారులు ఇప్పటికైనా స్పందించి, పూర్వం ఉన్న విధంగా రాకపోకల మార్గాన్ని పునరుద్ధరించకపోతే, ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు, బాబు ,వెంకటేష్ గౌడ్ ,రత్నారావు, వెంకటరత్నం ,బుచ్చిబాబు, లక్ష్మీనారాయణ ,డేవిడ్ ,రాంబాబు, రామకృష్ణ ,వెంకటేష్ యాదవ్, సూర్యనారాయణమూర్తి, పాస్టర్ సీమోన్ ఇంకా ఇతర కాలనీ పెద్దలు, ప్రజలు ,వాహనదారులు, భారీగా పాల్గొని నిరసన తెలిపారు.

# స్వచ్ఛ మియాపూర్ డివిజన్ వైపు గా అడుగులు..

**– ప్రగతి ఎంక్లేవ్‌లో 'క్లీన్ అండ్ గ్రీన్'**

**భారతీయ వెలుగు శేర్లింగంపల్లి ప్రతినిధి**
మియాపూర్ డివిజన్ ని గ్రేటర్ లోనే ఆదర్శము గా తీర్చిదిద్దడమే తమ ఏకైక కర్తవమని సంఘ సేవకులు. అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాంబాబు తెలిపారు. ఫిబ్రవరి, 8 ఆదివారం ఉదయం 8 గంటల నుంచి, మియాపూర్‌లో కొత్తగా ఏర్పడిన 240వ డివిజన్, ప్రగతి ఎంక్లేవ్ కాలనీలో అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించరు.
ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, రోడ్లపై చెత్త వేయకుండా చెత్తరహిత, శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, అలాగే ప్రజలకు తడి చెత్త -- పొడి చెత్త వేర్పాటు పై అవగాహన కల్పించడం గా ఉంది. స్వచ్ఛ మియాపూర్ డివిజన్ సాధనకు ఇది మొదటి అడుగు, ప్రగతి ఎంక్లేవ్ నుంచే ఈ ఉద్యమం ప్రారంభమైంది.



ఈ సందర్భంగా అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ప్రగతి ఎంక్లేవ్ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ఈ తరహా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఒక్కొక్క కాలనీలో నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత మార్పు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పురుషులు స్వచ్ఛందంగా పాల్గొని శ్రమదానం చేయడం విశేషం.




పరిశుభ్రమైన మియాపూర్ డివిజన్ లక్ష్యంతో టీం సభ్యులు చురుకుగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీం ( ఏ ఆర్ పి ) సభ్యులు అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన విశ్వం ఎడ్యుటెక్...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నైపుణ్య విద్యలో ప్రముఖ సంస్థ అయిన విశ్వం ఎడ్యుటెక్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలను 8 ఫిబ్రవరి 2026న హైదరాబాద్, కూకట్‌పల్లి లోని పీఎన్ఎం స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు.
ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 500 పాఠశాలలకు చెందిన 1,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఆహ్వానించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మార్చి 2026లో నిర్వహించనున్న జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో భారతదేశంలోని




10 రాష్ట్రాల విద్యార్థులు పాల్గొననున్నారు.
ఈ సందర్భంగా విశ్వం ఎడ్యుటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. సతీష్ బాబు మాట్లాడుతూ
నైపుణ్య విద్య ప్రతి విద్యార్థికి చేరాల నీ ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ఇది అందుబాటులో ఉండాలి అన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం మన విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పు రావాలనీ ప్రతి విద్యార్థి తన రెగ్యులర్ అకడమిక్స్‌తో పాటు కనీసం ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలి అని తెలిపారు.
విశ్వం ఎడ్యుటెక్ సీఈఓ హరి చరణ్ మాట్లాడుతూ
భారతదేశంలో నైపుణ్య విద్య వేగంగా విస్తరిస్తోందనీ ఈ దిశగా విశ్వం ఎడ్యుటెక్ పాన్ ఇండియా స్థాయిలో తన సేవలను విస్తరిస్తోంది అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 3,000 పాఠశాలలు మరియు 1.5 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. మార్చిలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో 10 రాష్ట్రాల విద్యార్థులు పాల్గొంటారు" అని అన్నారు.
విశ్వం ఎడ్యుటెక్ దేశవ్యాప్తంగా పాఠశాలలకు ఫైనాన్షియల్ లిటరసీ & ఎంట్రప్రెన్యూర్‌షిప్, రీజనింగ్ & ఆప్టిట్యూడ్, స్పెల్లింగ్ బీ, అనుభవాత్మక ఇంగ్లీష్ ఐఐటీ ఫౌండేషన్, కోడింగ్, కంపిటెన్సీ బేస్డ్ అసెస్‌మెంట్స్ 21వ శతాబ్దపు నైపుణ్య విద్యా కార్యక్రమాలను అందించడం పట్ల గర్వంగా ప్రకటించింది.
ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, సమగ్ర విద్య భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడంలో విశ్వం ఎడ్యుటెక్ నిబద్ధతను మరింత బలపరిచింది.

# భద్రాద్రికి ఏం చేశారని ఓటు వేయాలి కాంగ్రెస్‌ను ప్రశ్నించిన ఎంపి వద్దిరాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూటిగా ప్రశ్నించారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం **53,54,29,30** వార్డుల్లో ప్రచారం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో అధికారులకు వచ్చిందని, రెండేళ్లయినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేవలం కేసీఆర్ కుటుంబాన్ని తిట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బూతు పిత అన్నారు. నో రిప్పితే అబద్దాలు అడ్డగోలు ప్రేలాపణలు తప్ప అభివృద్ధి కోసం మాట్లాడే శక్తి లేదన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, రావులపల్లి రాంప్రసాద్, అభ్యర్థులు మహేష్, పద్మ.. సాగర్, రాజేష్, కాపు కృష్ణ, బొమ్మిడి రామకాంత్, మామిడి శ్రీను, కరాటే శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ రహదాల అభివృద్ధిపై దృష్టి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
గ్రామాల సమగ్ర అభివృద్ధికి, నివాసితుల జీవన ప్రమాణాలు పెంచడానికి మెరుగైన రహదారులు కీలకమని ఆ దిశగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులకు కూడా ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించే కాండ్రేగుల – శహపురం, శహపురం–అరట్లకట్ట బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. సుమారు 40 ఏళ్లకు పైగా శహపురం, కాండ్రేగుల గ్రామస్తులు చిరకాల వాంఛ నెరవేర్చడం జరిగిందని కోటి రూపాయలతో కాండ్రేగుల – శహపురం వరకు బీటీ రోడ్, ఒక కోటి 50 లక్షల వ్యయంతో శహపురం – అరట్ల కట్ట బిటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు: కలెక్టర్ కీర్తి చేకూరి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**



నేడు (సోమవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించనున్న 3 వ మంత్రులు–కార్యదర్శుల సదస్సు కు జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర జిల్లా అధికారుల బృందం వర్చువల్ విధానంలో హాజరు కావలసి ఉన్నందున జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్/రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు అందజేసేందుకు ఫిబ్రవరి 9(సోమవారం) జిల్లా కలెక్టరేట్, డివిజన్, మండల కార్యాలయాలకు రావద్దని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 కాల్ సెంటర్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమస్యలు, ఫిర్యాదులను 1100 కాల్ సెంటర్ ద్వారా నమోదు చేయవచ్చని, పరిష్కార స్థాయి తెలిసిన అవకాశం ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉచిత బస్సు సౌకర్యం అమలు కోరుతూ వినతిపత్రం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి ( సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం (3.12.2025) సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఇంద్రధనస్సు పథకంలో భాగంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేయాలని కోరుతూ చేవ చంద్రశేఖర్ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. బిక్కవోలు మండల దివ్యాంగుల తరపున చేవ చంద్రశేఖర్ దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని చంద్రశేఖర్ తెలిపారు.

# పార్టీ పదవులు పొందిన నేతలకు ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కారం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



రాజమహేంద్రవరం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు కర్రి వెంకట రామారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధులు పైడిమళ్ళ సోమరాజు, ట్రెజరర్ పలివెల కామరాజు (బుజ్జి) నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రాజమహేంద్రవరం చెరుకూరి గార్డెన్స్ లో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అనపర్తి మండలం రామవరం లో పార్టీ పదవులు పొంది ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి నేతలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.

# మహా శివరాత్రి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 08:**



చాదర్ ఘాట్ లోని శ్రీ నందీశ్వర శంకర్ జీ దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్, సీనియర్ అడ్వొకేట్ భూరం శంకర్ తెలిపారు. మహా శివరాత్రి ఏర్పాట్లపై అడ్వొకేట్స్ ప్రతినిధులతో ఆదివారం భూరం శంకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వొకేట్స్ భూరం శంకర్ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ అడ్వొకేట్ భూరం ఇందిర, కాసుల వినోద్, కొండూరు వినోద్ కుమార్, కనుగు దేవేందర్, మల్లికార్జున్, శ్రీనివాస్, మించు ఆనంద్ రావు, నర్రా సాయి కిరణ్, ఎం. విష్ణువర్ధన్ రావు, కె. రమణ, ఎం. నగేష్, ఎం.దీపిక తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సత్తి దంపతులు



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పెదపూడి):** అనపర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పలు దైవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అనపర్తి మండలం పులగుర్త లో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో, పెదపూడి మండలం ఏపీ త్రయం లో శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ మహోత్సవంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు స్వామివారికి పండ్లు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదపూడి మండలం రామేశ్వరంలో బాల సత్తెమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర మహోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి బీఆర్ఎస్

- బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తికి బీఫామ ఎలా ఇస్తారు.?
- బహుజన సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

**భారతీయ వెలుగు, హైదరాబాద్,ఫిబ్రవరి 08:**



బీసీల ద్రోహి బీఆర్ఎస్ పార్టీఅని జాతీ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. కాచిగూడ మోతిమార్కెట్ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల వేళ ఆ పార్టీ బండారం బట్టబయలైందన్నారు. కోర్టుల్లో కేసు వేసి బీసీ బిల్లుకు మోకాలడ్డిన వ్యక్తికి మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో బీ ఫామ్ ఇచ్చి బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ఏంటో గులాబీ నేతలు చెప్పకనే చెప్పారన్నారు. బీసీల పోరాట ఫలితంగా ప్రభుత్వం జీవో నెంబర్ 9ని తెస్తే.. దానిని వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన దుర్మార్గుడికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. ఓవైపు గులాబీ నేతలు బీసీల పట్ల కపట ప్రేమను ఒలకబోస్తూనే... మరోవైపు తమ పార్టీ నాయకులతో బీసీ బిల్లును అడ్డుకున్నారని రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. బీసీల ఎదుగుదలను బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందనటానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గులాబీ నేతలు బహుజన సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే.. బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. బీసీలకు నమ్మక ద్రోహం చేసిన గులాబీ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సేవలు మరువలేనివి: గడ్డం రవికుమార్

- ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**భారతీయ వెలుగు, ఉప్పల్, ఫిబ్రవరి 08:**





ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పడిన అధ్యక్షుడు వద్దేపల్లి కిషోర్ మరియు కమిటీ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు. రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్ కి మరియు వారి కార్యవర్గ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.

# హస్మత్ పేటలో ఘనంగా గార్మి ఉత్సవాలు... ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని హస్మత్ పేటలో శనివారం రాత్రి గార్వి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లా దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులను అభినందించారు. మతసామరస్యానికి ప్రత్యేకలుగా పండుగలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండుగుల యాదగిరి, మల్లికార్జున,అస్లాం, హమీద్ ,షహేన్షా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు...

**– లక్షల్లో దండుకుంటూ చూసి చూడనట్టుగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు...**
**– సీజ్ చేసిన బవనాలలో యధావిధిగా కొనసాగుతున్న పనులు...**

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. పరిమితికి మించి నిర్మాణాలు వెలిస్తే అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికార యంత్రాంగం కాసులకు కక్కుర్తి పడుతూ చూసి చూడనట్టు వ్యవహరించడంతో నిర్మాణదారులు పేట్రేగిపోతున్నారు. డిసి స్థాయి అధికారి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది అవినీతి కారణంగా సర్కిల్ ఆదాయానికి భారీగా గండి పడడమే కాకుండా అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని స్థానికంగా తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లో నిర్మాణం జరుగుతున్న భవనాలలో దాదాపు 60 శాతానికి పైగా భవనాలు అనుమతులకు విరుద్ధంగా వేలుస్తున్నాయనేది జగమెరిగిన సత్యం. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉక్కుపాదం మోపే అధికారం ఉన్న అధికారులే ఉదాసీనంగా వ్యవహరించడంతో బిల్డర్లు



చెలరేగిపోతున్నారు. కూకట్పల్లి లోని మెట్రో సమీపంలోని మైత్రి నగర్ ప్రధాన రహదారిలో 600 చదరపు గజాలకు సంబంధించి స్టిల్ ప్లస్ ఫోర్ పర్మిషన్లు తీసుకొని అదనంగా రెండు ఫ్లోర్లు వేయడం దాన్ని అధికారులు పట్టించుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా సదరు నిర్మాణదారుడు పార్కింగ్ కోసం వదిలిన గ్రౌండ్ ఫ్లోర్లో ఏకంగా నాలుగు షెటర్లు ఏర్పాటు చేసి నిర్మిస్తున్నాడు. దారిన పోయే ప్రతి ఒక్కరికి బహిరంగంగా కనిపించే ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణం విషయమై కొంతమంది ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కూకట్పల్లి సర్కిల్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే సదరు నిర్మాణదారుడు దొడ్డిదారిగా పెద్ద మొత్తంలో డిసితో సహా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ముడుపులు అప్పజెప్పి చకచక నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదుల ఆధారంగా అధికారులు ఈ భవనాన్ని సీజ్ చేసినప్పటికీ యధావిధిగా పనులు చేసుకో పోతుండడం అనుమానాలకు తావిస్తోంది. అవినీతి అధికారులు ఇస్తున్న భరోసాతో అక్రమ నిర్మాణదారులు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలను పూర్తిచేసుకుపోతున్నారు. కూకట్పల్లి ప్రాంతంలో ఇచ్చిన అనుమతి మేరకు భవనాలు నిర్మించకుండా సెడ్ బాక్స్ వదలకుండా ఏకంగా గ్రౌండ్ ప్లస్ సిక్స్ అంతస్తులు నిర్మించుకుంటు పోతున్న కూకట్పల్లి ప్రాంతంలో అడిగినాదుడే కరువయ్యాడు. అప్పుడప్పుడు పత్రికల్లో కథనాలు వస్తే టౌన్ ప్లానింగ్ అధికారి సిబ్బంది వెళ్లి నామమాత్రపు నోటీసులు ఇవ్వడం,గంపలు, పారలు తీసుకువెళ్లడం తర్వాత బేరసారాలు కుదుర్చుకోవడం పరిపాటిగా మారింది. అధికారుల జేబులు నిండిన వెంటనే త్వరగా రంగులు వేసుకోండి లోపలి పనులు త్వరగా చేసుకోవాలని బిల్డర్లకు సలహాలు కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కూకట్పల్లి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్న టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు సిబ్బందిని దారిలో పెట్టాలని, అలాగే కూకట్పల్లిలో జోరుగా కొనసాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

**అనుమతులకు మించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు పెడతాం... డిసి గంగాధర్**

కూకట్పల్లి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ గంగాధర్ ను ప్రభాత వార్త వివరణ అడిగితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని,అనుమతికి మించి నిర్మించిన భవనాలన్నింటినీ కూల్చివేస్తామని స్పష్టం చేశారు. బిల్డర్లు, ప్రజలు టౌన్ ప్లానింగ్ నిబంధనల మెరకే భవనాలు నిర్మించుకోవాలని ఉల్లంగించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

# కలికల్మష నాశనం - హరినామ సంకీర్తనం

**జహీరాబాద్, భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 8:** ప్రస్తుత కలియుగంలో హరినామ సంకీర్తన చేయడం ద్వారా మనిషిలోని కల్మషాలన్ని దూరం చేసుకోవచ్చని హైదరాబాద్ నార్సింగి హరేకృష్ణ మందిరం బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ఉద్బోధించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు సాయిరాం కాలనీలో 193వ నగర సంకీర్తన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన సత్సంగ సమావేశంలో ప్రభుజీ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. సత్యయుగం, ద్వాపర, త్రేతా యుగాలలో భగవదనుగ్రహం కోసం ఋషి పుంగవులు వేల సంవత్సరాలు తపస్సు చేసేవారని అయితే ప్రస్తుత కలియుగంలో స్వల్పకాల జీవన వ్యవధిలో హరేకృష్ణ మహామంత్రాన్ని జపించడమే ముక్తికి సోపాన మార్గమని సూచించారు. ఏడు పదుల వయస్సులో శ్రీల ప్రభుపాదుల వారు ప్రపంచంలోని పలు ప్రాంతాలలో హరేకృష్ణ మహామంత్రాన్ని విస్తరింపజేశారని, అంతేకాకుండా భగవద్గీతను, భాగవతాన్ని సంస్కృతం నుండి ఆంగ్లం లోకి అనువదించి 108 మందిరాలను నిర్మింపజేసారని వివరించారు. విషయ వాంఛలను



త్యజించి కృష్ణ భక్తిలో నిమగ్నం అవడం వల్లే ఇది సాధ్యపడిందని చెప్పుకొచ్చారు. భగవంతుడిని సేవించే ప్రతి భక్తుడికి శ్రీకృష్ణుడు అత్యంత ప్రీతీపాత్రుడని చెబుతూ భక్తుడు ఒక అడుగు ముందుకు వేస్తే భగవంతుడు పది అడుగులు మనవైపు వేస్తాడన్న విషయాన్నీ గ్రహించాలని హితవు పలికారు. మనిషి చేసే ఏ పనినైనా భగవన్నామంతో ప్రారంభిస్తే అవరోధం అనేదే ఉండదని పేర్కొన్నారు. అంతకుముందు హరినామ సంకీర్తన చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ సాయిరాం కాలనీలో శోభాయాత్ర నిర్వహించారు. జగన్నాథ్, సుభద్ర, బలరాముడి కీర్తనలు, పాండురంగడి భజనలు, మాధవుడి మనోహరమైన గీతాలు ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అనంతరం జహీరాబాద్ పద్మశాలి సంఘం కోశాధికారి రంగా అరుణ్ కుమార్ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

కన్నుల విందుగా పల్లెసంకీర్తన

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో హుగ్గెల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నాడు 158వ పల్లెసంకీర్తన కన్నుల పండుగగా జరిగింది. చిన్నారులతో పాటు గ్రామస్థులు 'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే- హరేరామ హరేరామ రామ రామ హరే హరే' అంటూ నినందిస్తూ శోభాయాత్ర జరిపారు. హనుమాన్ మందిరం నుండి మొదలైన శోభాయాత్ర గ్రామ వీధులను కలియ తిరుగుతూ భజనలు చేశారు. సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తులు చేసిన సంకీర్తనతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోహీర్ ,జహీరాబాద్ లో మాజి మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు పర్యటించడం జరిగింది.

**జహీరాబాద్ భారతీయ వెలుగు ఫిబ్రవరి 8**
**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలలో మాట్లాడుతూ..**







రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్లకు మాత్రం గంతల మయంగా మారింది.
గల్లీల్లో వీధి దీపాలు మార్చడం లేదు గానీ.. రేవంత్ రెడ్డి భాష మాత్రం వీధి రౌడీలా తయారైంది.
ఒక ముఖ్యమంత్రి ఉండాల్సిన పద్ధతి ఇదేనా? ఇంత వెకిలిగా ప్రవర్తించడాన్ని మీరు మెచ్చుకుంటున్నారా?
కాంగ్రెస్ దద్దమ్మ పాలనలో కేసీఆర్ కష్టపడి కట్టిన మిషన్ భగీరథను కనీసం నడిపే తెలివి కూడా లేకపోయింది.
రేవంత్ రెడ్డి వచ్చాక దోమల నివారణకు ఫాగింగ్ లేదు గానీ.. పాలనలో అంతా ఫ్రాడింగ్ నడుస్తోంది.
గల్లీల్లో మురుగు నీరు పారుతుంటే.. ముఖ్యమంత్రి నోటి నుంచి అంతకంటే దారుణమైన మురికి మాటలు వస్తున్నాయి.
రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు స్కీంలు బంద్ అయ్యాయి, కాంగ్రెస్ నాయకులకు స్కాంలు మాత్రం ఫుల్లుగా నడుస్తున్నాయి.
రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదు.. గొప్పగా చెప్పుకోవడానికి ఒక్క పని లేదు.
అందుకే కేసీఆర్ మీద విషం చిమ్మే మాటలు మాట్లాడుతున్నాడు. ఆయన పాలనలో పిచ్చితనమే తప్ప పచ్చదనం ఎక్కడా లేదు.
తండ్రి వయస్సు ఉన్న కేసీఆర్ ని పట్టుకొని, కనీస గౌరవం, నీతి లేకుండా మాట్లాడుతున్నాడు.
కేటీఆర్ కు ఇంగ్లీష్ వచ్చని తిడతాడు, నా పొడుగును చూసి నన్ను తిడతాడు. అసలు ముఖ్యమంత్రి అంటే ఇలాగేనా ఉండేది?
అతి నీచమైన బూతులు మాట్లాడిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించుకున్నాడు. చరిత్రలో ఎవరైనా నిలవాలి కానీ.. ఇలా రేవంత్ రెడ్డిలా చరిత్రహీనుడిగా మిగిలిపోకూడదు.
రేవంత్ రెడ్డికి మున్సిపల్ శాఖ కూడా ఉంది. కానీ ఆయన నోరు కచ్రా .. ఆయన చూస్తున్న మున్సిపాలిటీల్లోనూ అంతా కచ్రానే.
కేసీఆర్ రాష్ట్రాన్ని తెచ్చి, అభివృద్ధి చేసి చూపించారు.
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా ఎన్నో పథకాలు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ వచ్చాక అవన్నీ బంద్ అయ్యాయి.
జహీరాబాద్ అభివృద్ధి కోసం గతంలో రూ. 200 కోట్లు ఖర్చు చేశాం. బాగారెడ్డి ఫ్లై ఓవర్ వేయించాం, గల్లీ గల్లీలో రోడ్లు వేయించాం.
నేను మంత్రిగా ఉన్నప్పుడు పనుల నాణ్యత చూడటానికి సైకిల్ మీద తిరిగిన రోజులు ఉన్నాయి.
కాంగ్రెస్ వచ్చాక జహీరాబాద్ లో ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఒక్క పని కూడా చేయలేదు.
తులం బంగారం ఏమైంది అని అడిగితే రేవంత్ రెడ్డి నోరు మెదపడు.. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 మహాలక్ష్మి ఏమైంది అంటే మాట్లాడడు. ప్రశ్నిస్తే మాకు నోటీసులు ఇస్తున్నాడు.
నాకు నోటీసులు ఇస్తేనో, నా మీద కేసులు పెడితేనో పేదోళ్ల కడుపులు నిండుతాయా? మీరు వంద నోటీసులు ఇచ్చినా భయపడేది లేదు.. మహాలక్ష్మి పైసలు వచ్చే దాకా మీ వెంట పడుతూనే ఉంటాం.
కేటీఆర్ ను తిట్టే బదులు.. రోడ్ల మీద ఉన్న గుంతలు పూడ్చు. ఈ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో ప్రజలు రేవంత్ రెడ్డికి వాతలు పెట్టాలి.
నా పొడుగు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి మాట్లాడే రేవంత్ రెడ్డికి.. ఇంగ్లీష్ రాదు, పాలన రాదు. కేసీఆర్ గారిని చూసి పాలన ఎలా చేయాలో నేర్చుకో.
మైనార్టీల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ నిలదీస్తేనే.. దిగివచ్చి అజారుద్దీన్ కు ఇప్పుడు మంత్రి పదవి ఇచ్చారు.
బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ.. మేము నియత్ ఉన్న వాళ్లం. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క హిందూ-ముస్లిం గొడవ జరగలేదు.
తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ కామ్.. బీఆర్ఎస్ కా నామ్.
కానీ ఎంఐఎం పార్టీ మహారాష్ట్రలో బీజేపీతో అంటకాగుతోంది. అక్కడ ఏకంగా మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను బీజేపీతో పంచుకుంది. అక్కడ బీజేపీతో కలిసి పని చేస్తూ.. జహీరాబాద్ లో లౌకికవాదం గురించి మాట్లాడితే ఎలా నమ్ముతాం?
రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మోసం చేశారు.
బాండ్ పేపర్ రాసిచ్చి కూడా రెండున్నరేళ్లలో హామీలు అమలు చేయని వాళ్లు.. ఇప్పుడు మళ్లీ కొత్త బాండ్ పేపర్లు రాసిస్తామంటే ఎవరు నమ్ముతారు? అది అంతా బూటకం. కొత్త పథకాలు ఇవ్వకపోగా ఉన్న పథకాలన్నీ బంద్ పెట్టారు. సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయి. జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎగిరేది గులాబీ జెండానే. జహీరాబాద్ లో జరిగిన అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేయాలి.

# ఈఎన్సిగా రమేశ బాబు నియామకం

ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్సీని నియమించింది. గత నెలలో పదవీ విరమణ పొందిన అంజద్ హుస్సేన్ స్థానంలో ఓలేటి వెంకట రమేశ్ బాబును నియమించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ నియమాకంపై ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకట రమేశ్‌బాబుకు ఈఎన్సీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన సూర్యాపేట, ఖమ్మం జిల్లాల చీఫ్ ఇంజినీర్ ర్) స్థానం అత్యంత కీలకం. గతంలో ఈ శాఖను 19 టెరిటో రియల్స్‌గా విభజించగా మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులన్నీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి ఆయా చీఫ్ ఇంజినీర్లకే బాధ్యతలను అప్పగించింది. అన్ని విభాగాలపై పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఈఎన్సీకే కట్టబెట్టింది. ఇరిగేషన్ శాఖ, డ్యామ్ సేఫ్టీకి సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీల్లోనూ ఈఎన్సీకే పూర్తి అధికారాలున్నాయి. ఇప్పటివరకు ఈఎన్సీగా పనిచేసిన అంజద్ హుస్సేన్ జనవరి 31న విరమణ పొందారు. సాధారణంగా కీలకమైన స్థానం ఖాళీ అవుతుంటే ముందుగానే తాత్కాలికంగానైనా ఇన్‌చార్జిని నియమించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజులైనా భర్తీ చేయకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అయితే ఈఎన్సీ జనరల్ స్థానం భర్తీ కాకపోవడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మధ్య పేచీనే కారణమనే చర్చ జోరుగా వినిపిస్తున్నది.

# చిత్తారి మంజుల-శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించండి








- 15 వార్డును ప్రగతి బాటలో నిలబెడతారు
- సమగ్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తారు
- 'కారు" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు
- ఓటర్లకు విజ్ఞప్తి చేసిన హుస్నాబాద్ 15 వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చిత్తారి మంజుల-శ్రీనివాస్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

15వ వార్డు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ప్రగతి బాటలో నిలబెడతామని హుస్నాబాద్ 15వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చిత్తారి మంజుల-శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా..మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చిత్తారి మంజుల శ్రీనివాస్ తరఫున నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బిఆర్ఎస్, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా బిఆర్ఎస్‌కే దక్కుతుందని అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధిని కొనసాగించాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదేనని, ముఖ్యంగా ఈ వార్డులో చిత్తారి మంజుల శ్రీనివాస్ కు 'కారు" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి చిత్తారి మంజుల శ్రీనివాస్ మాట్లాడుతూ..15వ వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చాను. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ప్రజలతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. నిజాయితీ, పారదర్శకతతో ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, 15వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీర్వాదం, మద్దతు అవసరమని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా మంజుల శ్రీనివాస్ ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల రైతు కమిటీ అధ్యక్షులు ఆలేని గాలి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వల్లి నాయుడు, మల్లికార్జున్ రెడ్డి, ఎడబోయిన రెడ్డి, సుద్దాల చంద్రయ్య, వంగ వెంకట రమేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు మరువలేనివి: గడ్డం రవికుమార్

- ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పడిన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ మరియు కమిటీ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు.రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్ కి మరియు వారి కార్యవర్గ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.

# మహా శివరాత్రి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

- చాదర్ ఘాట్ లోని శ్రీ నందిశ్వర శంకర్ జీ దేవాలయంలో మహా శివరాత్రి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్, సీనియర్ అడ్వొకేట్ భూరం శంకర్ తెలిపారు. మహా శివరాత్రి ఏర్పాట్లపై అడ్వొకేట్స్ ప్రతినిధులతో ఆదివారం భూరం శంకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వొకేట్స్ భూరం శంకర్ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ అడ్వొకేట్ భూరం ఇందిర, కాసుల వినోద్, కొండూరు వినోద్ కుమార్, కనుగు దేవేందర్, మల్లికార్జున్, శ్రీనివాస్, మించు ఆనంద్ రావు, నర్రా సాయి కిరణ్, ఎం. విష్ణువర్ధన్ రావు, కె. రమణ, ఎం. నగేష్, ఎం.దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- అధికార పార్టీ గెలుపుతోనే పట్టణ అభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డితో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రజలను కోరారు. ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గం అభివృద్ధి జరుగుతోందని తెలిపారు.

మహిళలను మహా లక్ష్మిలుగా చూడాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఏడాదికి రూ.27 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించి, పరిశ్రమలు నెలకొల్పేలా ప్రోత్సహించి, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి దశలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని తెలిపారు. ఇందుకోసం రూ.22,500 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలు స్వచ్ఛమైన జీవన విధానాన్ని అనుభవించాలంటే స్వచ్ఛమైన పరిసరాలు అవసరమని ఎంపీ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత ప్రజలందరిదేనని, ప్రజా ప్రతినిధులు--ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే పట్టణం అభివృద్ధి చెందుతుందని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని బలపరిస్తేనే అభివృద్ధి సాధ్యమవు తుందని, అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య పనులు మరింత వేగంగా చేపట్టవచ్చని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంత అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి సహకారం అందించానని, భవిష్యత్తులో కూడా నిరంతరంగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఓటుకు నిజమైన విలువ ఉండాలంటే అధికార పార్టీ అభ్యర్థులనే గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరంగల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు,నేతలు

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా.., ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లో మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీలో.. వరంగల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు 63 డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలితో పాటు జక్కుల రవీందర్ యాదవ్, ఏనుగుల మానస ప్రసాద్ చీకటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డు సమగ్ర అభివృద్ధియే మా లక్ష్యం










- చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- ఓటర్లకు విజ్ఞప్తి చేసిన హుస్నాబాద్ 14వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దండి లక్ష్మి-కొమురయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

14వ వార్డు సమగ్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తామని, ఆదరించి ఆశీర్వదించాలని, ఈనెల 11న హుస్నాబాద్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 'చేతి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దండి లక్ష్మి-కొమురయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ శ్రేణులు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. కాంగ్రెస్ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దండి లక్ష్మి-కొమరయ్య మీడియాతో మాట్లాడుతూ.. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ప్రజలతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భాగస్వామ్యం కలిసి, ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. నిజాయితీ, పారదర్శకతతో ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, 14వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీర్వాదం, మద్దతు అవసరమని, ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 'చేతి" గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించి ఆశీర్వదించాలని వారు ఈ సందర్భంగా ఓటరు మహాశయులను పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, జిల్లా, మండల నాయకులు పూదారి శ్రీనివాస్, గట్టు రాములు, కోర్రె దినేష్, బంక చందు, శేఖర్ సేటు, కనకయ్య, రామచంద్రం, మహేందర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- 17 వ వార్డ్ అభ్యర్థి సుంకరి రమేష్
- 17 వ వార్డ్ ( అబ్జర్వర్ ) దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

17వ వార్డులో గడపగడపకు గత 4 రోజులుగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్( అబ్జర్వర్ ) ఇంగిలే రామారావు మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అస్తవ్యస్తమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి రెండు 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 2 లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరడం జరిగింది. జమ్మికుంట మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామన్నారు. ఉచిత సన్నబియ్యం పథకంతో దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోయే మూడేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. అభివృద్ధి కావాలంటే 30 వార్డులలో నిలుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. స్థానికుడు ఉత్సాహవంతుడు,యువకుడు సుంకరి రమేష్ అన్నని గెలిపించాల్సిందిగా కోరారు. 11వ తేదీన జరిగే ఎలక్షన్లలో సీరియల్ నెంబర్ 5 చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా మహిళలను,పెద్దలను వృద్ధులను, యువకులను ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఒక్క అవకాశం ఇవ్వండి మీ బిడ్డగా సేవ చేస్తా అంటూ సుంకరి రమేష్ గారు 17వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. 17వ వార్డులో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని అన్నారు. అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ దేవస్థానం ధర్మకర్తలు పరమేష్, కిరణ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, కమలాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మేకల సురేష్, ప్రణయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు 17వ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి బీఆర్ఎస్!

- బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తికి బీఫామ ఎలా ఇస్తారు.?
- బహుజన సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 8**

బీసీల ద్రోహి బీఆర్ఎస్ పార్టీఅని జాతీ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. కాచిగూడ మోతిమార్కెట్ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల వేళ ఆ పార్టీ బండారం బట్టబయలైందన్నారు. కోర్టుల్లో కేసు వేసి బీసీ బిల్లుకు మోకాలడ్డిన వ్యక్తికి మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో బీ ఫామ్ ఇచ్చి బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ఏంటో గులాబీ నేతలు చెప్పకనే చెప్పారన్నారు. బీసీల పోరాట ఫలితంగా ప్రభుత్వం జీవో నెంబర్ 9ని తెస్తే.. దానిని వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన దుర్మార్గుడికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. ఓవైపు గులాబీ నేతలు బీసీల పట్ల కపట ప్రేమను ఒలకబోస్తూనే... మరోవైపు తమ పార్టీ నాయకులతో బీసీ బిల్లును అడ్డుకున్నారని రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. బీసీల ఎదుగుదలను బీఆర్ఎస్ ఓర్వలేక పోతుందనటానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గులాబీ నేతలు బహుజన సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే.. బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. బీసీలకు నమ్మక ద్రోహం చేసిన గులాబీ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.

### ప్రణాళిక ప్రకారం ముందుకు..

మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### పీపీటీ ద్వారా శిక్షణ

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి,దివ్యాంగులకు ర్యాంపు, అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించేలా ఆదేశాలు ఇచ్చారు.

### 67 వార్డులు.. లక్ష 20వేలకు పైగా ఓటర్లు..

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 (సిరిసిల్ల 170, వేములవాడ 113) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం ఓటర్లు ఉన్నారు.

### ఎన్నికల అధికారులు..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేసారు.

### అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 300.. మొత్తం 700 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.

### ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా...

## పనులు చేసే ప్రభుత్వం కావాలా..? అభివృద్ధి నిరోధకులు కావాలా..? -- ప్రణవ్ బాబు

**– జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :ఫిబ్రవరి 8**

జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని మరింత ఉధృతం చేసింది. అభివృద్ధే ధ్యేయంగా ప్రజల్లోకి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా దూసుకుపోతోంది. ఈ క్రమంలో జమ్మికుంట పట్టణంలోని 25, 26, 27, 28, 12, 22, 23, 24, 7 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వారు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ..







“ప్రజలకు నిజంగా పనులు చేసే ప్రభుత్వం కావాలా..? లేక అభివృద్ధి నిరోధక శక్తులా..? అనే విషయం ఈ ఎన్నికల్లో ప్రజలే తేల్చాలి. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణానికి చేసింది శూన్యం. వీధుల్లో



తిరుగుతుంటే ప్రతి చోట సమస్యలే కనిపిస్తున్నాయి. డ్రైనేజీలు దుర్గంధంగా మారాయి, సీసీ రోడ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు” అని అన్నారు.

ఇక్కడున్న ఎమ్మెల్యేకు సోషల్ మీడియాలో హైప్ తప్ప, ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి, ఎంపీగా బండి సంజయ్ ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గానికి గణనీయమైన నిధులు తీసుకురాలేకపోయారని ఆరోపించారు.

“అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు లేదు. ప్రజల అవసరాలను పట్టించుకోకుండా, రాజకీయ లాభాలకే పరిమితమయ్యారు” అని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్,
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,
ఇందిరమ్మ ఇళ్లు,
కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.

“బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇవన్నీ గతంలో ఎందుకు చేయలేకపోయారు?” అని ప్రశ్నించారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే జమ్మికుంట పట్టణ అభివృద్ధికి కావాల్సిన అన్ని నిధులు తీసుకొస్తామని, ప్రతి వార్డులో డ్రైనేజ్ సమస్యలు, సీసీ రోడ్లు, మౌలిక వసతుల కొరతను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం తాము పూర్తిగా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డ్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన స్పందన లభిస్తోందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు

## అందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎదరడం ఖాయం

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**





**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా అందోల్ – జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం 4వ వార్డు అభ్యర్థినీ తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్, 5వ వార్డు అభ్యర్థిని కొత్తగొల్ల మాధవి, 6వ వార్డు అభ్యర్థినీ రాచకొండ జ్యోతి, 8వ వార్డు అభ్యర్థి బండ్ల సంతోష్,1వ వార్డు అభ్యర్థి గడ్డి అరుణ్ కుమార్ లకు మద్దతుగా ఆయా వార్డులలో పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వార్డులలో మహిళలతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను మహిళలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీలో ఉన్న మహిళా సంఘాలతో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డుల జారీ, ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు మంత్రి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా అన్ని వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహిళలు, పెద్దలు, ఓటర్ల నుండి విశేష స్పందన వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఆందోల్ – జోగిపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఓటర్లను కలిసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి , మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య , వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. ఆందోల్ – జోగిపేటలో 150 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణం, నర్సింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లతో విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

స్థానికంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. అందోల్ – జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డులలో భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, పీసీసీ కమిటీ పర్యవేక్షకులు కైలాష్ కుమార్, కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సురొత్తం రెడ్డి, పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు శేషా రెడ్డి, పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున

## జమ్మికుంట ప్రజాసేవ చరిత్రలో మరో కీలక ఘట్టం

**– మూడు దశాబ్దాల సేవా బాటలో ముందుకు సాగుతున్న పొనగంటి మల్లయ్య**
**– 22వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పొనగంటి శారద -- ఆశీర్వాదం కోరుతున్న ప్రజా నాయకుడు**

**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా):**

జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది. ఈ ఎన్నికల్లో 22వ వార్డు కేంద్రంగా ప్రజల్లో విశేష చర్చకు దారి తీస్తున్న పేరు పొనగంటి మల్లయ్య. గత మూడు దశాబ్దాలుగా జమ్మికుంట ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ, సేవే లక్ష్యంగా, సమస్యలే పరిష్కారంగా ముందుకు సాగిన నాయకుడిగా మల్లయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

జమ్మికుంట మాజీ సర్పంచ్‌గా, అలాగే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఆయన అందించిన సేవలు ఈనాటికీ ప్రజల మదిలో నిలిచిపోయాయని పట్టణవాసులు గుర్తు చేస్తున్నారు. రాజకీయ లాభనష్టాలను పక్కనబెట్టి, ప్రజల కష్టసుఖాలను తనవిగా భావించిన నేతగా మల్లయ్య పేరు వినిపిస్తేనే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని స్థానికులు చెబుతున్నారు.

బడుగు--బలహీనులకు అండగా నిలిచిన



నాయకత్వం

పొనగంటి మల్లయ్య తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాలకు దూరంగా నిలబడలేదని, వారి కష్టకాలంలో చేదోడు--వాదోడుగా ముందుకు వచ్చారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. కార్మికులు, కర్షకులు, హమాలీలు, చిరు వ్యాపారులు ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో రైతులకు గిట్టుబాటు ధరలు, మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు, హమాలీలకు పనివేళ భరోసా, కార్మికులకు గౌరవం కల్పించడంలో కీలక పాత్ర పోషించారని రైతు సంఘాలు సైతం ప్రశంసిస్తున్నాయి. “మల్లయ్య ఉన్నంత కాలం మార్కెట్‌లో ఎవరూ అన్యాయం ఎదుర్కోలేదు” అన్న మాటలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటాయి.

మహిళా సాధికారతకు నిదర్శనంగా



పొనగంటి శారద

అదే సేవా భావనను కొనసాగించాలనే లక్ష్యంతో ఈసారి 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తన భార్య పొనగంటి శారదను ప్రజల ముందుకు తీసుకొచ్చారని మల్లయ్య తెలిపారు. మహిళలు రాజకీయంగా ముందుకు రావాలన్న సంకల్పానికి ఇది నిదర్శనమని, మహిళల సమస్యలను మహిళలే పాలనలో నిలబడి పరిష్కరించాలన్న ఆలోచనతోనే శారదను అభ్యర్థిగా నిలబెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

పొనగంటి శారద కూడా గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజల మధ్యే ఉంటూ, మహిళలు, పేద కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను దగ్గరగా చూసిన వ్యక్తిగా పరిచయం ఉందని స్థానిక మహిళలు చెబుతున్నారు. నీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, మహిళా భద్రత, పిల్లల విద్య వంటి అంశాలపై ఆమెకు స్పష్టమైన అవగాహన ఉందని, గెలిచిన వెంటనే 22వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతుందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

ప్రతి మహిళను ప్రత్యేకంగా కోరుతున్న మల్లయ్య

ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ,

“గత మూడు దశాబ్దాలుగా మీరు నాపై చూపిన విశ్వాసమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. అదే నమ్మకంతో, అదే ఆశీర్వాదంతో నా భార్య పొనగంటి శారదను గెలిపించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రతి మహిళ ముందుకు వచ్చి ఆమెను ఆశీర్వదించాలి. మహిళల సమస్యలను మున్సిపల్ పాలనలో బలంగా వినిపించే అవకాశం ఇవ్వండి” అని విజ్ఞప్తి చేశారు.

ప్రజల స్పందన -- సేవకు గుర్తింపే ఓటు

22వ వార్డులోని కార్మికులు, రైతులు, వ్యాపారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పొనగంటి కుటుంబానికి మద్దతుగా నిలుస్తున్నారు. “ఇది రాజకీయ ప్రయోగం కాదు, సేవకు ఇచ్చే గుర్తింపు” అంటూ శారదకు ఓటు వేయాలని ప్రజలు పరస్పరం చర్చించుకుంటున్నారు.

జమ్మికుంట పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన కోసం పొనగంటి శారద సరైన ఎంపిక అని, మల్లయ్య అనుభవం, శారద సేవా దృక్పథం కలిసి 22వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీలో సంచలనం సృష్టిస్తున్న కాంగ్రెస్ నాయకుడిని తరిమిన ఘటన

మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన అధికార పార్టీకి చెందిన నాయకుడిని మండల మాజీ వైస్ ఎంపీపీ మంజుల తరిమిన సంఘటన జమ్మికుంట పురపాలక సంఘ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సమీప వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆ నాయకుడు 20వ వార్డులోని అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న క్రమంలో అప్పుడే అదే సమయంలో కూరగాయల మార్కెట్ కు పోయి ఇంటికి వస్తున్న మాజీ వైస్ ఎంపీపీ మంజులకు ఎదురుపడటంతో అగ్రహో దగ్గరాలైన ఆమె సదరు నాయకుడిని పట్టుకొని తప్ప తాగి రాత్రిపూట రౌడీలా దాడులు చేసే నువ్వు పగలు ప్రచారానికి వస్తావా..... అంటూ కాలికి ఉన్న చెప్పును తీసి కొట్టే క్రమంలో ఆ నాయకుడు పరుగులంకించుకున్న విషయం జమ్మికుంటలో చర్చనీయాంశమైంది. పుర ఎన్నికలకు నాలుగు రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడం అధికార పార్టీని డిఫెన్స్ లో పడేసింది. ఇదే నాయకుడు వేరే పార్టీలో ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల కింద తన కుమారుడి పై దాడి చేస్తావా అంటూ అదే వార్డులోని ఒక మహిళా చెప్పుతో దేహశుద్ధి చేసిన సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. ఏమైందో ఏమో గాని ఆ విషయం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి సద్దు మనిగింది. తాజాగా అలాంటి సంఘటన అదే నాయకుడికి ఇప్పుడు కూడా ఎదురు కావడంతో పట్టణంలో అది హాట్ టాపిక్ గా మారింది. మంజుల భర్త కసుబోసుల వెంకన్న కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడే కావడం గమనార్హం. కొన్ని నెలల క్రితం వెంకన్న ఇంటి పైకి ఆ నాయకుడు వచ్చి అర్ధరాత్రి దాడి చేసినందుకు ప్రతీకారంగానే మాజీ వైస్ ఎంపీపీ ఈ విధంగా ప్రతి కారం తీర్చుకున్నదని ప్రజలు అనుకుంటున్నారు. తన వార్డులోనే సమీప ప్రత్యర్థి నుండి తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న ఆ నాయకుడు పక్క వార్డు అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారానికి రావడం పట్ల ప్రజలు అవాక్కవుతున్నారు. ఇదే నాయకుడు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబును మభ్యపెట్టి 10 వార్డులలో డబ్బులు తీసుకుని అభ్యర్థులను బరిలో నిలిపినట్లుగా ప్రచారం జరుగుతున్నది. గెలుపు గుర్రాలకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా తనకు డబ్బులు ఇచ్చిన వాళ్లకు మరియు ప్రత్యర్థుల నుండి డబ్బులు తీసుకుని డమ్మీ అభ్యర్థులకు టికెట్లు ఇప్పించిన ఈ నాయకుడు మరో సమీప వార్డులో పట్టపగలు నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన వ్యక్తికి కాంగ్రెస్ టిక్కెట్ ఇప్పించడం పట్ల ఆ వార్డు ప్రజలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాదిమంది మహిళల సమక్షంలో నిన్నా జరిగిన ఘటనపై మంజులను వివరణ కోరగా అది నిజమేనని ఆమె ధృవీకరించారు. పరారైన ఆ నాయకుడు అదే గల్లీ గుండ వస్తే చెప్పులతో దేహశుద్ధి చేయడానికి తాను చాలా సేపు అక్కడే వేచి చూశానని, కానీ అతను అటువైపు రాలేదని ఆమె తెలిపారు. ఇలాంటి నాయకులకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సంఘటన పై ఇంటెలిజెన్స్ వర్గాలు అరా తీస్తున్నట్లు తెలిసింది.

# నూతన సర్పంచులు గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించేనా...???

- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల అనంతరం స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైనం..!!!
- రాజకీయం అంటే తెలిసి తెలియని యువ సర్పంచుల రాజకీయం ఎలా ఎలా ఉంటుందో...???
- గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేసిన నిధులు సరియైన సమయసకాలంలో అందించకుంటే...!!!
- నూతన గ్రామ పంచాయతీలో గెలుపొందిన సర్పంచులు సొంత నిధులతో గ్రామపంచాయతీ ని అభివృద్ధి చేసినా...???





**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్ష నాయకుల సహకారం లేకుండాకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం గెలుపొంది అధికారంలోకి వచ్చిన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలోఎన్నో అభివృద్ధి పనులు అవుతాయి అనే ఉద్దేశంతోనేమళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్రంలో చూడవచ్చునని నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడమే కాకుండా మన తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పాటు అయితే మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులే కాకుండా ప్రత్యేకంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ముందు ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ధర్నా రాస్తారోకాల ఉద్యమాలలో పాల్గొనడం కాకుండా ప్రాణాలను త్యాగపరంగా పెట్టి ఎంతో మంది తెలంగాణ యువకులు తమ ప్రాణాలను అర్పించినటువంటి త్యాగఫలమే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు పలువురు తెలియజేస్తున్నారు ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలను త్యాగం ఫలం చేసిన కుటుంబాలకు ఎటువంటి సహాయ సహకారాలు లేకుండా గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దారిలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాల ను కించపరచు కుంటూనే 10 సంవత్సరాల పరిపాలన బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించింది గత పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వానికి చరమగీతం పాడి ఇందిరమ్మ పరిపాలన తెలంగాణ రాష్ట్రంలో వస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఓటు వేసి గెలిపించుకుంటే మూడు సంవత్సరాలు గడపకముందే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గిన గుణపాఠం చెప్పిందనేచెప్పుకోవచ్చు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వస్తే ఎన్నో అభివృద్ధి పనులను చేస్తామని ఇచ్చిన హామీలను తుది దశల నుండే తుంగలో తొక్కే విధంగానే పరిపాలన సాగిందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల కోసం ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ రైతులు కష్టపడకుండా వారు పండించుకున్నటువంటి పంటకు పెట్టుబడిగా ముందస్తుగానే రైతుబంధు పథకం ద్వారా రైతులకు పంట పండించుకున్నందుకు పెట్టుబడికి ఆదిలోని వేసేవారని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా రైతులు సాగు చేసుకునేటువంటి పంటకు తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలలో వేస్తామన్న రూపాయలు. మూడు సంవత్సరాలు గడిచినటువంటి తరుణంలో రైతులకు రెండుసార్లు రైతు భరోసా వేసినటువంటి ఘనత ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పలువురు రైతులు తెలియజేస్తున్నారు ప్రస్తుత పరిపాలన రైతులపై ఎలా ఉంది అంటే రేపు ఇస్తాం రేనేడు కాయ మాపు ఇస్తాం మారేడు కాయ అనే విధంగానే పరిపాలన సాగుతుందని ఇక వేస్తాం ఒక వేస్తాం అంటూ రైతు భరోసా ను మరిపించే విధంగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగుతుంది అని ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఎటువంటి హామీలను సరైన సమయాలలో అమలు పరచని కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలంగాణ రాష్ట్ర ప్రజలు విరక్తిలో ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా రెండు సంవత్సరాల తర్వాత స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తే తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలలో తమ బలాన్ని చూపింది అని పరిపాలన ఉన్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పిన తెలంగాణ రాష్ట్ర ఓటర్లని చెప్పుకోవచ్చు రానున్న మున్సిపల్ జరగబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసి గెలిపిస్తారా లేక కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ అభ్యర్థులకు మొగ్గుచూపుతారా అని సమకూలమైన ఆలోచన లో ఉన్నారని పలువురు తెలియజేస్తున్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర నీ పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆవేదనలు తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని పరిపాలన సాగిస్తేనే మునుముందు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పురోగతులు ఉంటాయని పలు ప్రతిపక్షపార్టీల నాయకులు ఆరోపణలు చేస్తున్నారు

## ప్రజాసేవే నా లక్ష్యం..

**– ఆదరించి ఆశీర్వదించండి**
**– 28వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి దాసి కుమారస్వామి**



**భారతీయ వెలుగు – హుజురాబాద్:**
ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించి ప్రజా సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి దాసి కుమార్ స్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం 28వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. తాను ఎల్లప్పుడు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. తన శక్తి మేరకు వార్డు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్థానన్నారు. తనకు 28వ వార్డులో కౌన్సిలర్ గా ఒక అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్ది చూపిస్తానని కుమారస్వామి పేర్కొన్నారు. అందరిలో ఇంటిలో ఒక వాడిగా ఉంటానని, వార్డులో ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కమిటీ నియామకం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఫిబ్రవరి 8 ఆదివారం నాడు కాలనీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఈ కమిటీని ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా యమ్. రామ్ మోహన్ రావు, ప్రెసిడెంట్‌గా సిహెచ్. చిన్నారెడ్డి వైస్ ప్రెసిడెంట్స్‌గా హెచ్. రామారావు, ఏ. అనిల్, జనరల్ సెక్రటరీగా వై. రఘుకుమార్
జాయింట్ సెక్రటరీలుగా వి. మల్లికార్జున్, పి.టి.వి. సత్యనారాయణ, ట్రెజరర్‌గా సిహెచ్. నవీన్ కుమార్, జాయింట్ ట్రెజరర్‌గా ఎన్. వీర కుమార్ .
కార్యవర్గ సభ్యులుగా



ఏ. హనుమంతరావు, కె. బాలాజీ, ఆర్. జయపాల్ రెడ్డి, జె. సత్యనారాయణ, ఆర్. శ్రవణ్ కుమార్, వి. రాంబాబు, ఎం. సురేష్ బాబు, డి. అజయ్ కుమార్, ఆర్. అంజి బాబు, వి. శివకుమార్, యస్. చిన్నపరెడ్డి, జి. కృష్ణార్జునరావు, సిహెచ్. భాస్కర్, పి. వంశీకృష్ణ, ఈ. ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాధవి నగర్ కాలనీ అభివృద్ధి, శుభ్రత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

## దూసుకెళ్తున్న హస్తం...

**– 22వ వార్డు అభివృద్ధి మాధ్యేయం..**
**– ఆదరించి ఆశీర్వదించండి**
**– కాంగ్రెస్ అభ్యర్థి వద్లూరి శ్రీలేఖ**




**భారతీయ వెలుగు – హుజురాబాద్ :**
హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులో హస్తం దూసుకెళ్తోంది. ఆ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వద్లూరి శ్రీలేఖ వార్డు అభివృద్ధే మా ధ్యేయమంటూ ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తూ వివరిస్తున్నారు. శ్రీలేఖ గెలుపు కాదు మెజార్టీ లక్ష్యంగా వార్డులో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో శ్రీలేఖ తండ్రి విజయకుమార్ మున్సిపల్ చైర్మన్ గా హుజురాబాద్ పట్టణాన్ని చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. దీంతో శ్రీలేఖకు 22వ వార్డు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. హుజురాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తన తండ్రి వద్లూరి విజయ్ కుమార్ ది అని, రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా హిందూ స్మశాన వాటిక నిర్మాణం, సిసి రోడ్లు, మురుగు కాలువలు, సెంట్రల్ వీధిలైట్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులను వద్లూరి విజయ్ కుమార్ చేశారనీ ఆమె ప్రతి ఒక్క ఓటర్ కు వివరిస్తున్నారు. ఆమె తండ్రి సహకారంతో 22వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫోటోగ్రఫీ రంగంలో జమ్మికుంట వాసికి అరుదైన గౌరవం

**– విజయగిరి రాంబాబుకు 'హానర్' పురస్కారం**





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, ఫిబ్రవరి 08**
ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్న కరీంనగర్ జిల్లా, జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు మరో ప్రతిష్టాత్మక మైలురాయిని అధిగమించారు. సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో, ఆదివారం రోజున హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు గౌరవప్రదమైన 'హానర్' ధ్రువీకరణ పత్రాన్ని ప్రదానం చేశారు.

**– ప్రముఖుల చేతుల మీదుగా సత్కారం**

ఫోటోగ్రఫీలోని వివిధ విభాగాల్లో రాంబాబు కనబరుస్తున్న సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాన్ని గుర్తించిన అకాడమీ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ వేడుకలో ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, జేఎన్‌యూ హెచ్‌ఓడీ ఏ.ఆర్. కమల్ రాయ్, ఎం.సి. శేఖర్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ జాతీయ అధ్యక్షుడు జి.ఆర్. సత్యనారాయణ, ఏ.కే. అగర్వాల్ తదితరులు పాల్గొని రాంబాబును ఘనంగా సత్కరించారు.

**– అవార్డుల పరంపర**

రాంబాబు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించిన పలు రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొని తన ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. తాజా అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతో ఆయన కీర్తి కిరీటంలో మరో విదేశీ గౌరవం చేరినట్లయింది. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు, మిత్రులు మరియు ప్రముఖులు రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ విజయం తోటి ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**– వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**
**– కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షురాలు నాయిమా నాసారి**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షురాలు నాయిమా నాసారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు అందించడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సంక్షేమంలో ముందుకు దూసుకుపోతుందని ఆమె అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డులు సుందరీకరణగా తయారవుతాయని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అంతరం సుధీర్ గౌడ్, శ్రీధర్ గుప్తా, దావూద్ మద్దతుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న

**– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**
మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలోని 2, 3, 09 వార్డులలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల సమస్యలే మా ప్రాధాన్యం. 2, 3, 09 వార్డులను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, నాణ్యమైన రహదారులు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రమైన పారిశుద్ధ్యం కల్పించేందుకు







మేము కట్టుబడి ఉన్నాము అని తెలిపారు. అలాగే వీధి దీపాల బలోపేతం, భద్రతా చర్యల పెంపు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, ఈ వార్డులను ఆదర్శవంతమైన వార్డులుగా తీర్చి దిద్దే విధంగా వాడు సభ్యులు ఓటు వేసి గెలిపిస్తే మన వార్డు ను ఎంతో అభివృద్ధి చేస్తామనిఆవుల రాజిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్ ధనలక్ష్మి ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి మధు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :ఫిబ్రవరి 8**
జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల సమరం రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతున్న వేళ, 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి మధు తన ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఉదయం తొలిప్రభాతంలో మొదలయ్యే ప్రచారం రాత్రి వరకు నిరంతరంగా కొనసాగుతుండటం ఆయన కట్టుబాటు, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.
ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, చిన్నచిన్న గల్లీల్లో జనంతో నేరుగా మమేకమవుతూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు. ప్రతి ఇంటి వద్ద ఆగి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా వింటూ, అవి తన బాధ్యతగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇస్తున్నారు. మాటలకే



పరిమితం కాకుండా, కార్యాచరణతో అభివృద్ధి సాధిస్తాననే ధీమా ఆయన ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తోంది.
7వ వార్డులోని తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, అంతర్గత రోడ్ల దుస్థితి, వీధిదీపాల కొరత, పారిశుధ్య సమస్యలు, బతుకమ్మ ఆట స్థలానికి సరైన మౌలిక వసతులు, పేదల గృహ సమస్యలు వంటి అనేక అంశాలపై సమగ్ర ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు. ముఖ్యంగా శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, సురక్షితమైన రోడ్లు ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు.

ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా చేసుకుంటానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు, మహిళల భద్రతకు ప్రాధాన్యం, పిల్లలకు మెరుగైన వాతావరణం, పచ్చదనం పెంపు వంటి అంశాలపై స్పష్టమైన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి, అవి జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని ప్రజలకు తెలియజేస్తున్నారు.పొనగంటి మధు ప్రచారానికి 7వ వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. యువకులు, మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, ఇంటింటా కాంగ్రెస్ జెండాలు ఎగరవేయడం ద్వారా తమ మద్దతును స్పష్టంగా ప్రకటిస్తున్నారు.

మధు యొక్క అందుబాటు స్వభావం, నిరాడంబరత, సేవాభావం ప్రజలను ఆకర్షిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పొనగంటి మధు మాట్లాడుతూ,“7వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలు కాదు -- పనులే నా గుర్తింపు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యతాయుతమైన కౌన్సిలర్గా నిలుస్తాను” అని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి మధు ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటూ, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు. గెలుపే లక్ష్యంగా సాగుతున్న ఆయన ప్రచారం వార్డులో రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది.

# సీఎం కప్‌లో జమ్మికుంట గర్ల్స్--1 క్రీడా సత్తా

**- ఖో--ఖోలో ప్రథమ బహుమతి... కబడ్డీలో ద్వితీయ స్థానం**
**- ఇద్దరు విద్యార్థినులు జిల్లా స్థాయి కబడ్డీకి ఎంపిక**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 8**
హుజూరాబాద్ నియోజకవర్గం చెల్పూర్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో జమ్మికుంట పట్టణానికి చెందిన జమ్మికుంట గర్ల్స్--1 ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ ప్రదర్శించి ఘన విజయం సాధించారు. అంతర్ పాఠశాల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఖో--ఖో విభాగంలో ప్రథమ బహుమతి, కబడ్డీ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.
ప్రతిభకు పట్టం కడుతూ నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో వివిధ మండలాల నుంచి వచ్చిన పాఠశాలలతో తీవ్ర పోటీని ఎదుర్కొన్నప్పటికీ, జమ్మికుంట గర్ల్స్--1 విద్యార్థినులు సమిష్టి కృషితో



విజయం సాధించడం విశేషంగా నిలిచింది. ముఖ్యంగా ఖో--ఖో పోటీల్లో ప్రత్యర్థి జట్లను చాకచక్యంగా ఓడిస్తూ మొదటి స్థానం దక్కించుకున్నారు. అదే విధంగా కబడ్డీ పోటీల్లో చివరి వరకు పోరాడి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.
ఇంకా కబడ్డీ విభాగంలో అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్న ఇద్దరు విద్యార్థినులు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు మరింత గర్వకారణంగా మారింది. ఇది పాఠశాలలో అందిస్తున్న క్రమబద్ధమైన క్రీడా శిక్షణకు నిదర్శనంగా పలువురు ప్రశంసలు కురిపించారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు కూడా క్రీడల్లో సత్తా చాటగలరని ఈ విజయం నిరూపించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
జమ్మికుంట గర్ల్స్--1 విద్యార్థినుల ఈ విజయం పాఠశాలకే కాకుండా జమ్మికుంట పట్టణానికి క్రీడా రంగంలో మరింత గుర్తింపు తీసుకువచ్చిందని స్థానికులు అభినందనలు తెలియజేశారు

# కరాటే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మరక్షణ

**- తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
సమాజంలో ప్రతి ఒక్కరికీ కరాటే ఆత్మ రక్షణగా నిలుస్తుందని తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం ఓకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, వేములవాడ బీసీ సాధికారిత సంఘం సహకారంతో వేములవాడ బైపాస్ రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ జిల్లాల ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్--2026 పోటీలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుండి కూడా రక్షిస్తుందని, ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని



అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్ష మందికి కరాటే శిక్షణ ఇవ్వడమే ఈ సంస్థ లక్ష్యమని తెలిపారు. కరాటే మాస్టర్స్ సంపత్ కుమార్, వసంత్ కుమార్, మొండయ్య, శ్రీనివాస్ మాట్లాడుతూ, కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ చీఫ్ ఆర్గనైజర్ ఎంఏ మన్నన్ మాట్లాడుతూ, సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఇప్పటివరకు సుమారు 35 వేల మందికి శిక్షణ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, జలీల్, లింగయ్య, రమేష్, పెద్ద ఎత్తున పిల్లలు వారి తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డు నుండి బొంది రజిని రవీందర్ గౌడ్, 12వ వార్డు నుండి బొంది అరుణ వెంకట్ గౌడ్ గెలుపు బాటలో దూసుకుపోతున్న తోడికోడళ్ళు

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం దిశగా దూసుకుపోతున్న తోడికోడళ్ళు రజిని రవీందర్ గౌడ్, అరుణ వెంకట్ గౌడ్, పోయిన ఎన్నికల్లో మొదటిసారిగా తూప్రాన్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్గా బి ఆర్ ఎస్ నుండి బొంది రవీందర్ గౌడ్ సమర్థవంతంగాబాధ్యతలు నిర్వహించారు, తన్నీరు హరీష్ రావుకి అత్యంత సన్నిహితుడుగా రవీందర్ గౌడ్దపేరుసంపాదించుకున్నారు, ప్రజాసేవలో రజిని రవీందర్ గౌడ్, అరుణ వెంకట్ గౌడ్ లు మాట్లాడుతూ



సేవకురాలిగా పనిచేస్తామని తూప్రాన్ పట్టణంలోని మౌలిక వసతులు, డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనం పరిశుభ్రత, మంచినీటి వసతి, వీధి దీపాల ఏర్పాటు, డబుల్ బెడ్రూం రాణి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు, పెన్షన్లు వచ్చేటట్టు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణం అందేలా చర్యలు చేపడతామని, కెసిఆర్ హయంలో రైతుబంధు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్ 200 నుండి 2000 చేసిన ఘనత తెలంగాణ జాతిపిత కెసిఆర్ దే నని వారు తెలియజేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు అని మహిళలను రోడ్డుకు లాగారని, మహాలక్ష్మి పథకం కింద 2500 ప్రకటించి మహిళలను ప్రలోభ పెట్టారని, రైతుబంధు నగదు పత్తా లేదని వారు తెలియజేశారు 11 వ తారీకు బుధవారం జరిగే ఎన్నికల్లో ఒకటో వార్డ్, 12వ వార్డు నుండి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని ప్రజలను వేడుకున్నారు.

## ప్రజా సేవే లక్ష్యం... సబ్రిన్ గఫర్ వైపు ఓటర్ల మొగ్గు..

**- బిఆర్ఎస్ అభివృద్ధి మంత్రంతో ఓటర్ల మనసు గెలుచుకుంటున్న సబ్రిన్...**

**భారతీయ వెలుగు - హుజూరాబాద్:**
2వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబ్రిన్ గఫర్ గెలుపు బాటలో దూసుకెళ్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొన్నేళ్లుగా అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ



పథకాల ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తున్నది. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు ప్రజల్లో సానుకూల వాతావరణాన్ని తీసుకొచ్చాయి.
ప్రత్యేకంగా పేద కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయం, మహిళా సంక్షేమ పథకాలు, వృద్ధాప్య పింఛన్లు, విద్యార్థులకు అందిన సదుపాయాలు ఓటర్లను ఆకట్టుకుంటున్నాయి. “అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బిఆర్ఎస్‌కే ఓటు వేయాలి” అనే అభిప్రాయం ఓటర్లలో వ్యక్తమవుతోంది.
సబ్రిన్ గఫర్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం దిశగా హామీలు ఇస్తున్నారు. స్థానిక యువత, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటుండటం గెలుపు సంకేతంగా పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా సేవలందిస్తానని సబ్రిన్ గఫర్ హామీ ఇస్తున్నారు. దీంతో 2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి వైపే ఓటర్ల మొగ్గు స్పష్టంగా కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించిన

**- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**
మెదక్ జిల్లానర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో ఉత్సాహంగా ఇంటింటి ప్రచారంకాంగ్రెస్ విజయానికి ప్రజల మద్దతు అవసరమని.
మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ అజ్మత్ అలీ గారికి మద్దతుగా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అలాగే శివంపేట్ మండల్ పోతులగూడ గ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ భార్య నిర్మల గత



కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది.వారి యొక్క దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**- బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి**

**భారతీయ వెలుగు హుజురాబాద్:**
హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని పలు



వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే హుజురాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన హుజురాబాద్ కు చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. పట్టణ ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, హుజరాబాద్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి

**- బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి**
**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంద రమేష్ (ఆర్కే)**
**- 21 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్ ను గెలిపించాలని ప్రచారం**

**భారతీయ వెలుగు -హుజరాబాద్:**
ఈ మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు మంద ఉమాదేవి-రమేష్ (ఆర్కే) ఆరోపించారు. ఆదివారం



హుజూరాబాద్ పట్టణంలోని 21 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్ ను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే హుజురాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన హుజురాబాద్ కు చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని, హుజురాబాద్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ కేంద్రానికి వాటర్ ప్యూరిఫైయర్ అందజేత




» న్యాయవాది నడిగొట్ల హరికృష్ణ ఉదారత

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు త్రాగు నీటి సరఫరా జరగడం లేదని గ్రామ సభలో అంగనవాడి టీచర్ తెలపడంతో గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది నడిగొట్ల హరికృష్ణ తన సొంత డబ్బులతో ఆర్వో ప్యూరిఫైయర్ కొనుగోలు చేసి అంగన్వాడీ కేంద్రానికి అందించారు. ఇట్టి ప్యూరిఫైయర్ ను గ్రామ పాలకవర్గం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బెజుగం మహేష్, వార్డు సభ్యులు సంతపురి లావణ్య మహేందరరెడ్డి, తాడేం లత శ్రీనివాస్, ఎరుగొక్కుల రేవతి బాలయ్య, బాణాల రాజు, గుండెల్లి శ్రీనివాస్,ఎరుగోక్కుల రమేష్, పాముల వంశీ, పాసుల మధు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి - టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మీర్ వహాజ్ అలీ ఖాన్, మాస్టర్ రమేష్

**– రణవీర్ అండ్ శ్రేయస్ టైక్వాండో అకాడమీ విద్యార్థుల ఘనవిజయం: రాష్ట్ర స్థాయి పోటీల్లో అఖిల్‌కు స్వర్ణం, నిఖిల్‌కు కాంస్యం**

**భారతీయ వెలుగు దిన పత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**
గచ్చిబౌలి స్టేడియం వేదికగా అత్యంత వైభవంగా జరిగిన "కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆల్ ఇండియా ఇంటర్-స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026" పోటీల్లో కౌకూరుకు చెందిన రణవీర్ అండ్ శ్రేయస్ టైక్వాండో అకాడమీ విద్యార్థులు పతకాల పంట పండించారు. మాస్టర్ రమేష్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు.

**కాడెట్ లెవల్ క్యోరుగి విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన అఖిల్ బంగారు పతకం సాధించగా, అదే విభాగంలో నిఖిల్ కాంస్య పతకాన్ని కైవసం**



**చేసుకున్నారు.**

ప్రభుత్వ సహకారం ఉంటే ఒలింపిక్స్‌కు చేరుకుంటాం: మీర్ వహాజ్ అలీ ఖాన్
ఈ సందర్భంగా టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మీర్ వహాజ్ అలీ ఖాన్ మాట్లాడుతూ, క్రీడాకారుల ప్రతిభను కొనియాడారు. "మన రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదు. ప్రభుత్వం గనుక మా అసోసియేషన్‌ను ప్రోత్సహించి, తగిన సహకారం అందిస్తే, భవిష్యత్తులో మన విద్యార్థులను ఖచ్చితంగా ఒలింపిక్స్ స్థాయికి తీసుకెళ్లడానికి మేము కృషి చేస్తాం," అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ఆత్మవిశ్వాసానికి క్రీడలే కీలకం: మాస్టర్ రమేష్**

అకాడమీ కోచ్ మాస్టర్ రమేష్ మాట్లాడుతూ.. "విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మరక్షణ మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో టైక్వాండో కీలక పాత్ర పోషిస్తుంది. అఖిల్, నిఖిల్ కష్టపడి ఈ పతకాలు సాధించడం గర్వంగా ఉంది," అని తెలిపారు. ఈ విజయం పట్ల క్రీడాకారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను ప్రోత్సహిస్తున్న మాస్టర్ రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ మహేశ్వర్, ట్రెజరర్ మారుతి వరప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, నరసింహ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొని విజేతలకు సర్టిఫికెట్లు, పతకాలను అందజేశారు.

# ఆరోగ్య సాధనకు యోగ ప్రధానం

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 8:**
ఆరోగ్య సాధనకు యోగ ఎంతో ప్రధానమైందని ఈడీ చందన్ కుమార్ సమంత తెలిపారు. ఎన్టీపీసీ పీటీఎస్ లోని ఎకో పార్క్ లో ఆరోగ్య మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి



అధ్యక్షురాలు రాఖీ సమంత ప్రారంభించారు. ఈ మేళాలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మరియు జుంబా డ్యాన్స్, ఫిట్‌నెస్ ఆటలు, వెల్నెస్ స్టాల్స్, వీధి నాటకం, సంగీత ప్రదర్శనలు, పిల్లల కోసం పోస్టర్ల ప్రదర్శన మరియు ఉత్తేజపరిచే ఆరోగ్యకరమైన ఆహార కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆరోగ్యకరమైన శరీరం, సంతోషకరమైన మనస్సు, ఉత్తమమైన సమాజం యోగాతో సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

## -సిపిఎం పార్టీ నాయకులు






**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల్లో 16వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి సామల మురళిని గెలిపించాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 16వ వార్డులో అభ్యర్థి గెరిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. సాయిలు పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా వార్డు సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గాలపై వత్తిడి తీసుకొచ్చి పరిష్కరిస్తారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని గెలిపిస్తే వార్డు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని వారు పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధతగల సిపిఎం అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి అహంకారులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని సామాన్యుల ముంగిట సంక్షేమ ఫలాలు చేరడమని నిత్యం ప్రజలతో మమేకమై ఉండే సిపిఎం కి ప్రజా సమస్యలపై ఎక్కువగా అవగాహన ఉంటుందని వారు అన్నారు.
సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థులే కౌన్సిలర్ గా ఉండటం ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని, ఎన్నికల సమయంలో పూటకో పార్టీ మారుతూ నిమిషానికో కండువా కప్పుకునే కంత్రిఇంటింటికిగాళ్లు మీ వద్దకు వస్తుంటారని, వాళ్ళు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని ముఖం చాటేస్తారని అలాంటి వారి పట్ల ప్రజలంతా అప్రమంతంగా ఉండాలన్నారు. ప్రశ్నించే గొంతుక సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే నిజాయితీగా ప్రజల కోసం పని చేస్తారన్నారు. 16వ వార్డ్ ప్రజలు సామల మురళి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అశోక్, మహేష్, దత్తు, మల్లేశం, శ్రీను, శివ, పుండరీకం, సుభాష్, రాణి, సుధా, రాజేశ్వరి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి కేడిట్ అభిరామ్ కు ఘన స్వాగతం పలికిన భరోసా సేవా సంస్థ.

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 8**
77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని కరీంనగర్ కు వచ్చిన ఎన్ సి సి కేడిట్ అక్కినపల్లి అభిరామ్ కు ఆదివారం భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ , కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమాన్ నుండి భారీ ర్యాలీ తో జాతీయ జెండాలు చేతబట్టి బాజా భజంత్రీలతో ఆయన గృహం వరకు ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో



ప్రముఖ సంగీత గురువు శర్మ , ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నగునూరి అశోక్, మాదూరి ప్రసాద్, వాసవి సేవా కేంద్రం డైరెక్టర్ నలుమాసు చంద్రశేఖర్ ,అభిరామ్ తల్లిదండ్రులు అక్కినపల్లి నాగరాజు శివజ్యోతి భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు మల్యాల వేణుగోపాల్, నలుమాసు విజయప్రసాద్, తాటిపల్లి సతీష్ బాబు, కేశెట్టి లక్ష్మణ్ కుమార్, సిరిపురం మనోజ్ కుమార్, కుటుంబ సభ్యులు అభిమానులు చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న అకునూరి

**– ఇప్పటికే గెలుపు తథ్యం అంటున్న డివిజన్ ప్రజలు**
**– 8వ డివిజన్ లో దూసుకుపోతున్న ప్రచారం**
**– కమలం గుర్తుకు పెరుగుతున్న మద్దతు**
**– ప్రజాధరణకు కృతజ్ఞతలు చెబుతున్న అకునూరి తిరుమల రమేష్**





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 08:**
ప్రజా ఆధరాభిమానాలకు కృతజ్ఞులమై ఉంటామని... రామగుండం నగరపాలక సంస్థ 8వ డివిజన్ లో బీజేపీ పార్టీ అభ్యర్థి అకునూరి తిరుమల రమేష్ అన్నారు. డివిజన్ లో ముమ్మర ప్రచారం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి 8వ డివిజన్లో కార్పోరేటర్ అభ్యర్థి ఉండబోతున్న విషయం తెలిసినప్పటి నుండి డివిజన్లో ప్రజలు వారి మద్దతును అకునూరి తిరుమల రమేష్ కు ఇవ్వడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి నమ్మకాన్ని వోమ్ము చేయకుండా డివిజన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ కమలం గుర్తును ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. డివిజన్లో సమస్యలు పరిష్కరించే సత్తా కేవలం అకునూరి తిరుమల రమేష్ కు ఉందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఇప్పటికే డివిజన్లో పరిస్థితులను, సమస్యలను పూర్తిగా తెలిసిన వ్యక్తిగా ఉండడం, అంతే కాకుండా ప్రతి సమస్యపై లోతుగా సర్వే కూడా ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. భావితరాల భవిష్యత్తు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళలకు ఉపాధి ఏర్పాట్లు, డివిజన్ అభివృద్ధి లాంటి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దానిలో భాగంగా ప్రతి కాలనీని పూర్తి తిరుగుతూ రావడం జరుగుతుందన్నారు. దీనితో పాటు ప్రజలు తమపై నమ్మకంతో వారి చూపిస్తున్న ఆధరణను మరువలేమన్నారు. కాగా, డివిజన్ అభివృద్ధి బాటలో ముందుకు పోవాలంటే ప్రతి ఒక్కడు ఒక్క తాటిపైకి వచ్చి తమ కమలం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 7. 8 .9 వార్డులలో ప్రచారాలను నిర్వహించిన

– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**
మెదక్ జిల్లానర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 7,8,9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటిటి ప్రచారం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ సమగ్ర అభివృద్ధికి తమ అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని తెలిపారు. ఇప్పటికే నర్సాపూర్ అభివృద్ధి కోసం రూ.45 కోట్లుకేటాయించమని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గమనించి కాంగ్రెస్ అభ్యర్థులను







గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ, సర్పంచులు ఉదయ్ కుమార్,మురళి గౌడ్,మణిదీప్ నాయకులు శ్రీకాంత్,సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొనారు.

# జమ్మికుంట 17వ వార్డులో కాంగ్రెస్ ప్రచారానికి ఊపిరిపోసిన ప్రజా మద్దతు

**– సుంకరి రమేష్ గెలుపే లక్ష్యంగా ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం**



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట: ఫిబ్రవరి 8**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు రోజురోజుకు ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ గెలుపును లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారాన్ని ముమ్మరం చేశారు.
ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఛైర్మెన్ ఇంగిలే రామారావు నాయకత్వం వహించడం విశేషంగా మారింది. ఆయన ఆధ్వర్యంలో 17వ వార్డు పరిధిలోని ప్రతి వీధి, ప్రతి కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలు నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ పరిష్కారాలను వివరించారు.
ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకరి రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణం సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పులను గుర్తుచేశారు. ముఖ్యంగా పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా దేవస్థానం ఛైర్మెన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ,
"ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. 17వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సామర్థ్యం సుంకరి రమేష్‌కు ఉంది. ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశమివ్వాలి" అని పిలుపునిచ్చారు.
అలాగే, తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు, పేదల కోసం సంక్షేమ పథకాలు వంటి అంశాలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు భరోసా ఇచ్చారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.
ప్రచార సమయంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అనేక మంది స్థానికులు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై తమ మద్దతును ప్రకటిస్తూ, ఈసారి సుంకరి రమేష్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు, యువత, వృద్ధులు కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచారు.
ఈ విస్తృత ప్రచార కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ మరియు వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
మొత్తంగా జమ్మికుంట మున్సిపాలిటీ 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకు మరింత ఊపందుకుంటూ, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. సుంకరి రమేష్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ, ఎన్నికల బరిలో గట్టి పోటీని ఇస్తున్నాయి.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 9, 2026

# బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమం

**●పాల్గొన్న జీసీడీవో ఎస్. సునీత గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 07 ం







ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామంలో బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్భపూర్‌లో బాల్య వివాహాలు నిషేధం అనే అంశంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీసీడీవో ఎస్. సునీత, గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులు, తల్లిదండ్రులు, గ్రామస్తులకు కీలక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా జీసీడీవో ఎస్. సునీత మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య అర్ధాంతరంగా నిలిచిపోవడం, ఆరోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతల భారం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిరోధక చట్టం--2006 ప్రకారం నేరస్థులకు కఠిన శిక్షలు విధించబడతాయని స్పష్టంచేశారు. ఎలాంటి బాల్య వివాహాల సమాచారం లభించినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియ జేయాలని కోరారు.

గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికల విద్యే గ్రామాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి బాలిక చదువులో కొనసాగి, స్వయం ఆధారంగా ఎదగాల్సిన అవసరం ఉందని, బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులంతా కలిసి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ బాల్య వివాహాల నివారణకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరాలు తెలియజేస్తూ, విద్యను కొనసాగించటం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని సూచించారు. విద్యార్థినులు తమ సందేహాలను అతిథులను అడిగి, చట్టపరమైన అంశాలపై అవగాహన పొందారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరకొండ మున్సిపాలిటీలో





**●కాంగ్రెస్ విజయం ఖాయం**
**●అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవం**
**●కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం**
**●ప్రజల నమ్మకమే మా బలం**
**●ప్రజల ఆశయాలే మా మార్గదర్శకం**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి. 7.దేవరకొండ. నల్గొండ జిల్లా.

రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 20వ,15వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పున్న శైలజ వెంకటేశ్వర్లు, జువేరియా తబస్సుం గెలుపును ఆకాంక్షిస్తూ,స్థానిక నాయకులు, డీసీసీ. జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారితో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఎన్నికల నమునా బ్యాలెట్ లోమీఅమూల్యమైన. ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన, ఆదరణ ఈ ప్రచారానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి.

అనంతరం దేవరకొండ పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం పేరుతో సర్పంచ్ శాంతమ్మ సస్పెండ్ చేయడం సరైనది కాదు

## :సమాచార హక్కు సేవా సొసైటీ.ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ కే. బాబురామ్

**●సర్పంచ్ శాంతమ్మ విషయంలో పునఃసమీక్ష చేయాలి**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి. 7.దేవరకొండ. నల్గొండ జిల్లా



శంకర్‌పల్లి మండలం, మోకీల్ల తండా ప్రజల తరఫున ప్రజలే నేరుగా ఎన్నుకున్న సర్పంచ్ శాంతమ్మను "ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం" అనే కారణంతో సస్పెండ్ చేయడం అత్యంత అన్యాయమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ.సమాచార హక్కు సేవా సొసైటీ. ఫౌండర్ ఉ నేషనల్ ప్రెసిడెంట్ కే. బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సర్పంచ్ శాంతమ్మ ఏదైనా తప్పు చేసి ఉంటే, ముందుగా మందలించి, మార్గదర్శనం చేసి ఉంటే సరిపోయేదని, రెండు నెలలు కూడా గడవక ముందే సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకున్న మహిళా ప్రజాప్రతినిధిపై ఈ స్థాయిలో చర్యలు తీసుకోవడం అమాయక ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని తెలిపారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని, ప్రజలపై మరియు వారి నాయకత్వంపై దూకుడుగా వ్యవహరించకుండా మానవతా దృక్పథంతో ఆలోచించడం అవసరమని ఆయన కోరారు. ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లను చిన్నపాటి కారణాలతో సస్పెండ్ చేస్తూ పోతే, రాష్ట్రంలో ఒక్క సర్పంచ్ కూడా ధైర్యంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, పట్టు విడుపులతో ముందుకు వెళ్లాలని, తప్పు జరిగితే మందలించడం వరకు పరిమితం కావాలని, కానీ ఈ రకంగా సస్పెన్షన్‌లకు పాల్పడకూడదని స్పష్టం చేస్తూ, ఈ మొత్తం అంశంపై తక్షణమే పునఃసమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ 17 వార్డు అభ్యర్థి యేకుల కరుణాకర్ ప్రచారం

భారతీయ వెలుగు న్యూస్. ఫిబ్రవరి. 7.దేవరకొండ. నల్గొండ జిల్లా



దేవరకొండ మున్సిపాలిటీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యేకుల కరుణాకర్ గెలుపుకోసం ఇంటింటా ప్రచార నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్,కొత్తబావి,చెన్నారం కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థులు పిల్లి కృష్ణ యాదవ్, రామావత్ మోహన్ నాయక్ చింతకుంట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేకుల సురేష్,సి ఏ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుండాల రాజేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యోధులు....

# ఆ...నలుగురు పోరాట యోధులు

**● మధిర మున్సిపల్ ఎన్నికలలో ఎంతోమంది ఉన్నా.... ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఆ నలుగురు**

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//



పాటిబండ్ల సత్యం బాబుస్నేహశీలి, అందరివాడు, అజాతశత్రువుగా ఆదరణ గలిగిన నేతగా.. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసే నాయకుడు సత్యంబాబుగతంలో రైల్వే బోర్డు మెంబర్ గా, శివాలయం కమిటీ చైర్మన్ గా పదవికి వన్నెతెచ్చిన నాయకుడు విద్యావంతుడుగా, విషయ పరిజ్ఞానం ఉండి, కొన్ని సందర్భాల్లో ట్రబుల్ షూటర్ గా ,కాంగ్రెస్ పార్టీ కోసం గ్రూపులు, వర్గాలకు అతీతంగా పనిచేసే నాయకుడు, సత్యం బాబుమధిర మున్సిపాలిటీ ఎన్నికలలో 2,3,9 మరియు 10డివిజన్లో బాధ్యతగా పనిచేస్తూ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తున్న లియోధుడు సత్యంబాబు

### కర్లపూడి వాసు

నివాసం ఎక్కడైనా.. సవాసం మాత్రం మదిరే అంటూ.. ఏ ఎన్నికల వచ్చినా క్రియాశీలకంగా పని చేస్తూ గెలుపు కోసం కృషి చేసే నాయకుడు.. వారి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం.. మధిరలో కృష్ణ మందిర అభివృద్ధి కోసం కృషి చేస్తూ.. అవకాశం వస్తే సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సుల కోసం. వారి సేవకి అంకితం కావాలని, పదవులు ఉన్నా లేకున్నా చెప్పిన పని చేసే నాయకుడిగా అనతి కాలంలో నాయకుని మనల్ని పొందుతున్న వ్యక్తిగా కర్లపూడి వాసు

మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో 4,13,14, మరియు 22డివిజన్ల పై పూర్తిస్థాయి పరిచయాలు ఉండి గెలుపు కోసం కృషి చేస్తున్న యోధుడు కర్లపూడి వాసు

### తన్నీరు రామకృష్ణ

సూర్యుడు ఉదయించక ముందే తన ప్రయాణాన్ని ప్రారంభించి నిద్రపోతున్న కార్యకర్తలను మేలుకొలుపుతూ నిత్యం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం... ఈ ఎన్నికల్లో అవకాశం రాకపోయినప్పటికీ చింతించకుండా సలహాలు సూచనలు అందిస్తూ సేవలందిస్తున్న యోధుడు తన్నీరుమదిర మున్సిపాలిటీ ఎన్నికలలో 19,20,21 మరియు 8 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తున్న యోధుడు తన్నీరు రామకృష్ణ

### కరివేద సుధాకర్

తను ఎక్కడ ఉంటే అక్కడ విజయం సాధించాలని, నిత్యం పోరాటం చేస్తూ, చుట్టుపక్కల వారిని చేతనే పరుస్తూ, పనిచేసే అవకాశం వస్తే వదిలి పెట్టని వ్యక్తిగా విద్యార్థి దశ నుండి రకరకాలుగా రూపాంతరం చెందుతూ అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న యోధుడు సుధాకర్మధిర మున్సిపాలిటీలో 15,16,17 మరియు 18డివిజన్లో తనకున్న పరిచయాలను తనకున్న స్నేహితులను రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా ప్రయత్నం చేస్తున్న మరొక యోధుడు కరివేద సుధాకర్కమ్మ సామాజిక వర్గంనుండి కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్న ఈ నలుగురు యోధుల కష్టం ఊరకే పోదు. ఎప్పటికో ఒకప్పుడు ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఈనెల 9న డిండిలో అప్రెంటిస్ మేళా




భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 07: డిండి :-

నాగర్ కర్నూల్ జిల్లా మరియు నల్లగొండ జిల్లా డిండి మండల పరిసర ప్రాంత ఐటిఐ చదువుకున్న యువతి,యువకులకు డిండి ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 9వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల పైబడిన ఐటిఐ చదువుకున్న అభ్యర్థులు,నిరుద్యోగులు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొనాలని సూచించారు. పలు గుర్తింపు పొందిన కంపెనీలు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. మేళాలో ఎంపికై అప్రెంటీస్ చేయు అభ్యర్థులకు అప్రెంటిస్ యాక్ట్ ప్రకారం స్టైఫండ్ పొందే అవకాశం ఉంటదన్నారు. మేళాలో పాల్గొనే అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్,సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకురావాలని,వివరాల కొరకు 9705182677 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# బిఆర్ఎస్, మిత్రపక్షంతోనే పట్టణ అభివృద్ధి,సమస్యల పరిస్కారం



**●నిత్యం ప్రజలతో ఉండే బిఆర్ఎస్,సిపిఐ,సిపిఎం అభ్యర్థుల విజయంతోనే మధిర అభివృద్ధి**

భారతీయ వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//

బిఆర్ఎస్ నేత వేల్పుల శివ

మధిర : బిఆర్ఎస్ ఆ పార్టీ మిత్రపక్షం సిపిఐ,సిపిఎం ప్రజా ప్రతినిధులతోని మధిర పట్టణ అభివృద్ధి,సమస్యల పరిస్కారం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ నేత వేల్పుల శివ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20వ వార్డు సిపిఐ,సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి తన సతీమణి రామాల కవిత గెలుపును కాంక్షిస్తూ వేల్పుల శివ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వేల్పుల శివ మాట్లాడుతూ, విద్యావంతురాలైన రామాల కవితని వార్డు ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. కవితను గెలిపిస్తే 20 వార్డులో ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని,ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు,వీధి దీపాలు,పెన్షన్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం కూటమికి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని అలాంటిది మన అభ్యర్థులే కౌన్సిలర్ గా ఉంటే ప్రజలకి మేలు జరుగుతుందన్నారు.రామాల కవిత ఎన్నికల గుర్తు కారు గుర్తు అని మీ అమూల్యమైన ఓటు ముద్ర కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# 20వ వార్డు స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గోల్డ్ రింగు గుర్తుకిఓటు వేసిగెలిపిద్దాం

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 8 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ



ఎన్నికల ప్రచార పత్రిక ప్రకటనస్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారు, రింగ్ (??) గుర్తుతో వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, పారదర్శకంగా సేవ చేయడం, ప్రతి ఇంటి అభివృద్ధి కోసం కృషి చేయడం మా ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటి వరకు ప్రజలతో కలిసి చేసిన సేవలను కొనసాగిస్తూ, రాబోయే రోజుల్లో మరింత బాధ్యతతో పనిచేస్తాను. నీటి, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలతో కలిసి సుమారు 100 మందికి పైగా పాల్గొన్నారు. ప్రజలు అభ్యర్థి చింతకాయల రాము గారికి తమ పూర్తి మద్దతు తెలియజేసి, వార్డు అభివృద్ధికి కలిసి పనిచేద్దామని హామీ ఇచ్చారు. అందువల్ల, రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును రింగ్ (??) గుర్తుపై వేసి స్వతంత్ర అభ్యర్థి చింతకాయల రాము గారిని గెలిపించండి. మన వార్డు అభివృద్ధి కోసం మీ మద్దతు ఎంతో అవసరం.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
సోమవారం ఫిబ్రవరి 9, 2026

# 12వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**●"అఖిలభారత రైతు- కూలీ సంఘం:( ఏఐకేఎంఎస్ ). జిల్లా కార్యవర్గం.**
**అధ్యక్షుడు:సనపపొమ్మయ్య.**
**●ప్రధాన కార్యదర్శి: బండపల్లి వెంకటేశ్వర్లు.**




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 7**

మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్స్ పొమ్మయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ...సమ్మె విషయమై ప్రకటన చేశారు. ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వంఅవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, వ్యవసాయ విధ్వంసకర చట్టాలను అ.భా.రై-కూసంఘం జిల్లా కమిటితీవ్రంగాఖండిస్తుందనిఅన్నారు. 29కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చి, 3రైతువ్యతిరేక చట్టాలను, అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా, బిజెపి ప్రభుత్వం పేరు మార్చి బీ.వీ-జి -రాం పథకాన్ని కొనసాగించటం, తద్వారా ఈ పథకాన్ని మొత్తంగా రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. తద్వారా గ్రామీణ భారతంలో అర్థాకలి, ఆకలి చావులు సంభవిస్తాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీసి తీవ్రమైన సంక్షోభం నెలకొని దేశంలో అస్థిర పరిస్థితులు నెలకొనుతాయన్నారు పూర్తిగా ఆహార భద్రత లేకుండా పో తుందన్నారు. ఇటీవల అమెరికాతో ట్రెడ్ డీల్ చేసుకోవడం వలన అమెరికా నుండి భారత పాడి పరిశ్రమ ఉత్పత్తుల దిగుమతులు, అమెరికన్ మొక్కజొన్న దిగుమతుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతూ భారత వ్యవసాయ రంగం కుదేలవుతుందన్నారు. తద్వారా భారత ప్రభుత్వం, మోడీ, అమెరికన్ ట్రంపు పాదాల ముందు మోకరిల్లి, ట్రంపు బెదిరింపులు, ఆదేశాల మేరకు వెనిజులా నుండి చమురు దిగుమతికి అంగీకరిస్తూ.... భారత ప్రజలను తీవ్రంగా మోసం చేస్తూ వచించిందన్నారు.కేంద్రంలోని హిందుత్వ, మనువాద బీజేపీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దేశంలోనే అత్యంత విలువైన న 42 రకాల ఖనిజ సంపదను, విలువైన అటవీ సంపదను, సహజ వనరులను అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్ పేర నేటికీ నరమేధం కొనసాగిస్తుందన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతూ... హక్కుల కోసం ఎదురు తిరిగి అడిగిన వారిని నిర్బంధాలపాలు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ జైలు పాలు చేస్తుందన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ... బీజేపీ చేసే కుట్రలను దేశావ్యాప్త సమ్మెతో ఎదుర్కొందామన్నారు.ముఖ్యంగా అసంఘటిత కార్మికుల తోపాటు గ్రామీణ పేదలు జీవనోపాధి కోల్పోయే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. కార్మిక, రైతు హక్కుల కోసం ఫిబ్రవరి 12నాడు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి నర్సిరెడ్డి, రంగన్న, సుమన్, వెంకటయ్య, కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7, 2026:**



మంచిర్యా ల జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలని తెలిపారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ ప్రభుత్వం సహకారంతోనే తెలంగాణ మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

**కొమురం భీం ఆసిఫాబాద్ భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 7,2026**



కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రికెట్ గ్రౌండ్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విజయ సంకల్ప సభ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొని ప్రసంగించారు.సభలో ప్రసంగించిన ఆయన, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వమే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్రం చేసిందేమీలేదని తెలిపారు. కేవలం గ్రామాల అభివృద్ధి కాకుండా పట్టణాల అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించి ఖ×ణఖీ, 15వ ఆర్థిక సంఘం మరియు అమృత్ పథకాల కింద కేంద్రం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ మెరుగు పరచడం కోసం మరియు పారిశుద్ధ్య నిర్వహణ కోసం భారీగా నిధులు కేటాయిస్తుందని తెలిపారు.ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ మాట్లాడుతూ,తను రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులు తీసుకువచ్చానని , పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించామని, రైల్వే అండర్ బ్రిడ్జీలతో పాటు ఓవర్ బ్రిడ్జీలు కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని, కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనూ పట్టణ అభివృద్ధి జరగలేదని, పట్టణం మురికివాడ లాగా మారిపోయిందని తెలిపారు. ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేయాలని, అలాగే బెల్లంపల్లి నుండి గడ్చిరోలి వరకు జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫెడ్నవిస్ గారికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి గారిని శాలువాతో సత్కరించి మెమంటో అందజేశారు.ఈ విజయ సంకల్ప సభకు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రదీప్ రావు, మున్సిపల్ ఇంచార్జి భూమన్న, ఎస్టీ మూర్ఛ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, పీవీ రెడ్డి, సుహాసిని సిద్ధంశెట్టి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కొంద్ర మనోహర్ గౌడ్, కో కన్వీనర్ కొప్పుల శంకర్, గజానన్ అశోక్, చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయ, ప్రశాంత్, గంగాధర్ సహా అన్ని వార్డుల బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న నలుగురు యువకులపై కేసు నమోదు:

**●మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి...**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 7**



మహబూబాబాద్ పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా స్థానిక బీసీ కాలనీ సమీపంలో నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారిపేర్లు 1) జమనగుంట్ల భువనచందర్ తండ్రి పేరు బాబు, నివాసం నందమూరి నగర్ కాలనీ, మహబూబాబాద్, 2) ఐలబోయిన నరేష్, నివాసం ఇందిరా కాలనీ, మహబూబాబాద్, 3) బోడ వంశీ, నివాసం హనుమాన్ టెంపుల్ (బాబాగుట్ట), మహబూబాబాద్, మరియు పారిపోయిన వ్యక్తి 4) బానోతు అరవింద్ పందు జగ్యతండా, బయ్యారం మండలం అని చెప్పి, పారిపోయిన వ్యక్తి బానోత్ అరవింద్ అను అతడు అరకు ప్రాంతాల నుండి గంజాయిని తెచ్చి వారికి అమ్మేవాడని, అతని దగ్గర ఈ యువకులు గంజాయిని కొనుక్కొని తాగడమే కాకుండా ఇతరులకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు. వారిని చెక్ చేయగా వారి వద్ద నుంచి పొట్లాలుగా కట్టిన సుమారు 1,65,500/- రూ.,ల విలువైన 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, మరియు ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు

# సమర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించిన ఆటో ని సీజ్ చేసిన రవాణా శాఖ అధికారులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 07,**



మహబూబాబాద్ పట్టణంలోని కురవి రోడ్డు మార్గంలో అధిక మంది ప్రయాణికులతో వెళు తున్న ప్యాసింజర్ ఆటో ను రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు, ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి సమర్థ్యానికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుని అతి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఆటోను రవాణా శాఖ అధికారులు గుర్తించి వెంటనే వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత వాహనదారుడుపై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకుజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, ఎస్పీ సంబంధిత రవాణా శాఖ అధికారులు ప్రయాణికులు, ప్రజల రక్షణ సౌకర్యార్థం ప్రత్యేక రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, హెల్మెట్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించాలని తద్వారా అందరికీ శ్రేయస్కారంగా ఉంటుంది అనే అంశంపై విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోహెడబిఆర్ఎస్ నేతలు

**భారతీయ వెలుగు న్యూస్, కోహెడ, ఫిబ్రవరి 7:**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కోహెడకి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్నారు. మునిసిపల్20వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మేకల వికాస్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు
కోహెడ మండల్ బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన 20వ వార్డులో గడప గడప తిరుగుతూ, ప్రతి ఒక్క ఓటరు ను స్వయంగా కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ తిప్పారం శ్రీకాంత్, కోహెడ మాజీ జడ్పి.టి. సి సభ్యులు పొన్నాల లక్ష్మణ్, కోహెడ మాజీ సర్పంచ్ మంద రాజయ్య, మాజీ కోహెడ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి గౌడ్, కోహెడ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తిని తిరుపతి గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సన్మానం

**పినపాక, ఫిబ్రవరి 7,భారతీయ వెలుగు న్యూస్.**



పినపాక మండలం,బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన చురుకైన సహకారం అందించారని, ప్రస్తుతం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని,అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
అనంతరం ఈ బయ్యారం క్రాస్‌రోడ్ల వద్ద ఉన్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా పబ్లిక్ టాయిలెట్ల సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, లక్ష్మణ్, గీదా సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ,

**● మంచిర్యాల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7, 2026:**



అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

# జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం.

**పినపాక, ఫిబ్రవరి 7,భారతీయ వెలుగు న్యూస్.**



పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలిపారు. శనివారం పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన మాట్లాడుతూ, ప్రాక్టికల్ పరీక్షలు రెండు స్పెల్స్‌లో నిర్వహిస్తున్నామని చెప్పారు. వారం నుండి ప్రారంభమైన పరీక్షలు ఈనెల 11వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు కేజీబీవీ కళాశాల విద్యార్థులు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.
పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతున్నాయని, విద్యార్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

